ప్రతి అక్షరం ప్రజాహితం


RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -134 పేజీలు - 08 వెల - 04/- శనివారం 1 మార్చి 2025


# రూ.3.22 లక్షల కోట్లతో సూపర్ సిక్స్ బడ్జెట్






## తొలిసారిగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల

- ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు
- బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
- అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు
- మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు,
- వృద్ధుల సంక్షేమానికి రూ..4,332 కోట్లు
- వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు
- పంచాయతీ రాజ్ శాఖకు రూ.18,847 కోట్లు
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు
- గృహ నిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు
- జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు
- ముంబై, హైదరాబాద్‌లకు దీటుగా అమరావతి
- గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం

అదో డ్రాపవుట్ ప్రభుత్వం అంటూ ఎద్దేవా

2లో




- రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు
- మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు
- రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు
- ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా

## రాష్ట్రాభివృద్ధికి వ్యవసాయమే ఆధారం



- రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్
- వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు
- స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు
- వ్యవసాయ బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రి అచ్చన్నాయుడు

2లో

## సజ్జల స్క్రిప్ట్ ప్రకారమే



2లో

పోసాని రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు!

పవన్ కల్యాణ్, లోకేశ్ కుటుంబ సభ్యులను దూషించినట్లు వాంగ్మూలం!

పవన్ కల్యాణ్ అభిమానులను రెచ్చగొట్టే ఉద్దేశంతో మాట్లాడినట్లు అంగీకారం!

పోసాని చెప్పిన అంశాలతో రిమాండ్ రిపోర్టును కోర్టుకు సమర్పించిన పోలీసులు

# ఇకపై చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం

## ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ దిశగా ప్రభుత్వం అడుగులు

**ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్... మంత్రి లోకేశ్ చొరవతో ప్రభుత్వ విద్యకు మహర్దశ!**

**అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు నిర్ణయం**



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 28:**
రాష్ట్రంలో రానున్న ఐదేళ్లో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావాలన్న విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సంకల్పాన్ని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తాజాగా శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వ విద్యారంగానికి ఊతమిచ్చే పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. రాష్ట్రంలోని 44 వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించాలని ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. దీనిద్వారా స్థానిక సంస్థలపై భారం తగ్గడమేగాక ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణంతో బోధన చేయడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. టీచర్లు, విద్యార్థులపై ఒత్తిడి తగ్గి మెరుగైన ఫలితాల సాధనకు ఊతమిస్తుంది. మిగతాది 2లో...

## భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ప్రపంచ బ్యాంకు కీలక సూచనలు




**అధిక ఆదాయ దేశంగా మారాలంటే వృద్ధి రేటు 7.8 శాతంగా ఉండాలన్న ప్రపంచ బ్యాంకు**

**ఆర్థిక రంగంతో పాటు భూ, కార్మిక రంగంలో సంస్కరణలు అవసరమన్న ప్రపంచ బ్యాంకు**

**ప్రస్తుత కార్యక్రమాలు కొనసాగించడంతో పాటు నూతన సంస్కరణలను విస్తరించాలన్న ప్రపంచ బ్యాంకు**

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 28:**
2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. భారత్ అధిక ఆదాయ దేశంగా మారాలంటే 7.8 శాతం వృద్ధి రేటు సాధించాలని ప్రపంచ బ్యాంకు తాజాగా విడుదల చేసిన 'ఇండియా కంట్రీ మెమోరాండం' నివేదికలో పేర్కొంది. మిగతాది 2లో...



2లో

## బడ్జెట్‌లో ఏ రంగానికి న్యాయం జరగలేదు

సీఎంని, ఆయన కొడుకుని పొగుడుకోవడమే కనిపించింది: బడ్జెట్ పై బొత్స విమర్శలు

బడ్జెట్ నిరాశకు గరిచేసిందన్న బొత్స

మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం గురించి ఊసే లేదని విమర్శ

ఇది ప్రజలకు అన్యాయం చేసే బడ్జెట్ అని వ్యాఖ్య

## రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టాలెక్కించేలా బడ్జెట్

**అన్ని రంగాలకు సమతూకంలో కేటాయింపులు**

**ప్రణాళికా బద్ధంగా రూపొందించన పద్దులు**

**చంద్రబాబు అనుభవంతో వేగంగా అభివృద్ధి**



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 28:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టాలెక్కించేందుకు బడ్జెట్ ఎంతగానో తోడ్పడుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. సంక్షేమం, సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా కేటాయింపులు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు మార్గ నిర్దేశనం చేసేలా బడ్జెట్ ఉంది.. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసింది అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమ శిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టింది అని పేర్కొన్నారు. ఇక, మూలధన వ్యయాన్ని 40,636 కోట్ల రూపాయలకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. మిగతాది 2లో...

## కష్టాల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నాం : సీఎం చంద్రబాబు

**ఏపీ బడ్జెట్ ప్రకటించిన ఆర్థికమంత్రి పయ్యావుల**

**అసెంబ్లీ హాల్ లో చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం**

**సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్ రూపొందించామన్న చంద్రబాబు**

**గ్రూపులు కడితే ఊరుకునేది లేదంటూ ఎమ్మెల్యేలకు వార్నింగ్**

2లో



# రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ వార్షిక బడ్జెట్

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 28:**
రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు,పోలవరం ప్రాజెక్టు కోసం రూ.6,705 కోట్లు కేటాయించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి పయ్యావుల మాట్లాడుతూ.. రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పు తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందని అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బడ్జెట్ రూపొందించినట్లు చెప్పారు. 2014-19 మధ్య రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించిందన్నారు. సవాళ్లను ఎదుర్కోవడంలో చంద్రబాబు.. ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. రాష్ట్ర విభజన కారణంగా రాజధాని ని కోల్పోయిన ఏపీకి అమరావతిని ప్రజా రాజధానిగా చేసుకున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా అమరావతి పనులు పెద్దఎత్తున చేపడతామని చెప్పారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో.. మనకూ అమరావతి అంతే ముఖ్యమన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ముంబయి, హైదరాబాద్ నగరాలకు సరితూగేలా అమరావతిని అభివృద్ధి చేస్తామని పయ్యావుల వెల్లడించారు. తన ప్రసంగంలో మొదట గత పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని వివరించిన మంత్రి పయ్యావుల కేశవ్ ,ఆ తరువాత రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలను వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల రాష్ట్రం ఏ మేరకు నష్టపోయిందో, అభివృద్ధిలో ఎలా తిరోగమనం చెందిందో తెలిపారు. ఇదిలా ఉండగా.. తన బడ్జెట్‌ప్రసంగంలో డ్రాప్ అవుట్స్ కాన్సెప్ట్‌తో ఆకట్టుకున్నారు మంత్రి. గత ప్రభుత్వంలో స్కూళ్లల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్సే కాదు.. చాలా రంగాల్లో డ్రాప్ అవుట్స్ జరిగాయన్నారు. పరిశ్రమలు డ్రాప్ అవుట్ అయ్యాయని.. రాష్ట్రం నుంచి ఉద్యోగాలు డ్రాప్ అవుటయ్యాయని... పేదలకు ఉపాధి డ్రాప్ అవుట్ అయిందని వెల్లడించారు. గత ప్రభుత్వ పాలకులు ఇప్పుడు ఓటమితో.. సభకు రాకుండా.. అసెంబ్లీ నుంచి కూడా డ్రాప్ అవుట్ అయ్యారని సెటైర్ విసిరారు. వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలు ప్రజా జీవితం నుంచి శాశత్వంగా డ్రాప్ అవుట్ అయ్యే రోజులు అతి త్వరలోనే ఉన్నాయంటూ పయ్యావుల కేశవ్ ఛలోక్తులు విసిరారు. అలాగే బడ్జెట్ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,



మంత్రి నారా లోకేష్ పేర్లను మంత్రి ప్రస్తావించారు. ఆయా సందర్భాల్లో వారు మాట్లాడిన కామెంట్లను.. తీసుకుంటున్న చర్యలను ప్రసంగంలో తెలిపారు. చెత్త పన్నుపై అయ్యన్న కామెంట్లు గుర్తు చేయడంతో అప్పటి అయ్యన్న కామెంట్లను సభ్యులు చర్చించుకున్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రతిపక్షంలో ఉండగా చెత్త పన్ను వేసిన గత పాలకులపై చేసిన కామెంట్లు సంచలనం సృష్టించాయని మంత్రి తెలిపారు. అప్పులనే కాదు.. చెత్తను వారసత్వంగా ఇచ్చింది గత ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. చెత్త పన్ను వేయడమే కాకుండా.. 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఎత్తకుండానే వైసీపీ ప్రభుత్వం వెళ్లిపోయిందంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు. అలాగే స్వర్గీయ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రూ. 2కే కిలో బియ్యం పథకం గురించి కూడా పయ్యావుల బడ్జెట్‌లో ప్రస్తావించారు. కాలే కడుపునకు పట్టెడన్నం పెట్టేందుకు ఎన్టీఆర్ రూ. 2కే కిలో బియ్యం పథకం ప్రారంభిం చారని గుర్తుచేశారు. ఆ సంక్షేమ పథకమే జాతీయ స్థాయిలో చట్టంగా మారిందని... అదే ఆహార భద్రత చట్టమని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ఇకపోతే బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా ఉన్నాయి. నైపుణ్యాభివృద్ధి శిక్షణశాఖకు రూ.1,228 కోట్లు, పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు,ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు,ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు, బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు, అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు రూ.18,847 కోట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు, గృహ నిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు, జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,156 కోట్లు,ఇంధన శాఖకు రూ.13,600 కోట్లు, ఆర్‌అండ్‌బీకి రూ.8,785 కోట్లు,యువజన, పర్యటక, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు, గృహ మంత్రిత్వ శాఖకు రూ.8,570 కోట్లు, తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం కోసం రూ.10 కోట్లు, మద్యం, మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రం కోసం నవోదయ 2.0 కార్యక్రమానికి రూ.10 కోట్లు, జల్ జీవన్ మిషన్ కోసం రూ.2,800 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.3,806 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.27,518 కోట్లు,ఆర్టీజీఎస్ కోసం రూ.101 కోట్లు, దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు, మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లు, స్వచ్ఛాంధ్ర కోసం రూ.820 కోట్లు,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.3,486 కోట్లు, ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు కేటాయింపులు చేశారు.

# రాష్ట్రాభివృద్ధికి వ్యవసాయమే ఆధారం

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 28:**
ఆంధప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం నాడు అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు దీనిని సభలో ప్రవేశపెట్టారు. ఇందులో రైతులకు శుభవార్త చెప్పారు. మొత్తం రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. ఆయా రంగాలకు భారీగా కేటాయింపులు చేసింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు కేటాయించారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి వ్యవసాయమే ఆధారమని మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు. వికసిత్ భారత్‌కు అనుసం ధానంగా ఏపీ పురోభివృద్ధి ఉంటుందన్నారు. సాంకేతికతతో సాగు ఖర్చులు తగ్గించాలనేదే లక్ష్యంగా చెప్పారు. దేశం, రాష్ట్రం అభివృద్ధికి దోహదపడేది వ్యవసాయ రంగమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.ప్రధాన వనరైన వ్యవసాయాన్ని ప్రాథమిక రంగంగా గుర్తించామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రైతులను స్థితిమంతులుగా చూడాలని ఆకాంక్షిస్తూ స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ 2047కు అనుసంధానంగా ఏపీని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వెల్లడించారు.గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.120 కోట్ల విత్తన రాయితీ చెల్లించామని అసెంబ్లీ వేదికగా మంత్రి ప్రకటించారు. 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామన్నారు. వ్యవసాయ రంగంలో తొలిసారి డ్రోన్‌ల వినియోగం చేపట్టామని మంత్రి అచ్చెన్న తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భూమి ఉన్న రైతుకు గుర్తింపు సంఖ్య ఇస్తున్నామని.. అర్హులైన కౌలు రైతులకు హక్కు కార్డులు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. ఎరువులు, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ యంత్రాల రాయితీ, డ్రోన్ల రాయితీకి సంబంధించి భారీగా కేటాయింపులు జరిపారు. ఈ కేటాయింపుల వల్ల రైతులకు భారీగా మేలు చేకూరనుంది.వ్యవసాయ బడ్జెట్లో గ్రోత్ ఇంజిన్లుగా 11 పంటలను ప్రభుత్వం పేర్కొంది.ఎరువుల స్టాక్ నిర్వహణకు రూ.40 కోట్లు,ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి రూ.61 కోట్లు,వ్యవసాయ యంత్రాల రాయితీకి రూ.139 కోట్లు, 7.78 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశామని అన్నారు. అలాగే డ్రోన్ల రాయితీ కోసం రూ.80 కోట్లు,875 కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ.219 కోట్లు, విత్తన రాయితీ పంపిణీకి రూ.240 కోట్లు. రైతులకు వడ్డీలేని రుణాల కింద రూ.250 కోట్లు., అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమలుకు రూ.9,400 కోట్లు., ఉచిత పంటల బీమా కోసం రూ.1,023 కోట్లు., వ్యవసాయ శాఖకు రూ.12,401 కోట్లు., ఉద్యాన శాఖకు రూ.930.88 కోట్లు., పట్టుపరిశ్రమకు రూ.96.22 కోట్లు,సహకారశాఖకు రూ.239.85 కోట్లు.పశుసంవర్ధక శాఖకు రూ.1,112.07 కోట్లు.,మత్స్య రంగానికి రూ. 540.9 కోట్లు కేటాయించారు. వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడు కీలక ప్రసంగం చేశారు.ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే.. శాసనసభలో వ్యవసాయ బడ్జెట్ ను ఆ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశ పెట్టారు.. ప్రకృతి వ్యవసాయం పై దృష్టి పెట్టాం.. ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం పై కూటమి సర్కార్ ఫోకస్ పెట్టిందన్నారు.. వ్యవసాయం ప్రాథమిక రంగంగా గుర్తింపు ఉంది.. రాష్ట్రంలో భూమి కలిగిన వారికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వనున్నట్టు వెల్లడించారు.. ఇక, శాసనమండలిలో వ్యవసాయ బడ్జెట్ 2025-26 ను మంత్రి నారాయణ ప్రవేశపెట్టారు..

# కష్టాల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)



బడ్జెట్ ప్రకటన అనంతరం అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ కు రూపకల్పన చేశామని అన్నారు. గత వైసీపీ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారని తెలిపారు. ఈ బడ్జెట్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని, వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని తేల్చి చెప్పారు. మళ్లీ అసెంబ్లీకి రావాలి అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడా విభేదాలకు తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు

## బడ్జెలో ఏ రంగానికి న్యాయం జరగలేదు

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 28:**
ఏపీ ప్రభుత్వం ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పెదవి విరిచారు. ఈ బడ్జెట్ లో ఏ రంగానికీ న్యాయం జరగలేదని విమర్శించారు. బడ్జెట్ తనను తీవ్ర నిరాశకు గురి చేసిందని చెప్పారు. బడ్జెట్ మొత్తం ఆత్మస్తుతి, పరనిందలా కొనసాగిందని మండిపడ్డారు. గత ప్రభుత్వాన్ని తిట్టడం... ముఖ్యమంత్రిని, ఆయన కుమారుడిని పొగుడుకోవడమే కనిపించిందని అన్నారు. ఇలాంటి సంప్రదాయం దురదృష్టకరమని చెప్పారు.
18 నుంచి 50 ఏళ్ల మహిళలకు నెలకు రూ. 1,500 ఇస్తామని చెప్పారని... బడ్జెట్ లో ఆ ఊసే లేదని బొత్స విమర్శించారు. 52 లక్షల మంది రైతులకు రైతు భరోసా రూ. 20 వేలు ఇచ్చేందుకు రూ. 12 వేల కోట్లు కావాల్సి ఉంటుందని... బడ్జెట్ లో అరకొరగా నిధులు కేటాయించారని దుయ్యబట్టారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదని చెప్పారు. వైసీపీ హయాంలో రూ. 3 వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి పెడితే... ఈ బడ్జెట్ లో కేవలం రూ. 300 కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. ఇది ప్రజలకు న్యాయం చేసే బడ్జెట్ కాదని అన్నారు.

## ఇకపై చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం

(మొదటి పేజీ తరువాయి)
సూపర్-6 హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 2025-26 విద్యాసంవత్సరం నుంచే 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. దీంతో 1 నుంచి 12వ తరగతి వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకం కింద రూ.15 వేల చొప్పున అందజేస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించే 35.69 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, బూట్లు, పుస్తకాలు... డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందజేయనున్నారు.
పాఠశాల విద్యకు గత ఏడాది బడ్జెట్ లో జగన్ ప్రభుత్వం రూ. 29,909 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం రూ. 31,805 కోట్లు కేటాయించింది. రిజల్ట్ ఓరియంటెడ్ విద్యావ్యవస్థపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన టెక్నాలజీపై పాఠ్యాంశాలు తీసుకురావడానికి సర్కారు చర్యలు చేపడుతోంది.ఇక ఉన్నత విద్యలో ఇన్నోవేషన్, రీసెర్చికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసి, ఏపీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో స్టార్టప్ లకు సహకారం అందిస్తారు. రాష్ట్రంలోని ఐదు జోనల్ కేంద్రాలను దీంతో అనుసంధానిస్తారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో నైపుణ్యాభివృద్ధికి ఇన్నోవేషన్ హబ్ దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా టాప్-100 యూనివర్సిటీల్లో ఏపీ విశ్వవిద్యాలయాలు స్థానం పొందేలా చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది.మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్, పరిశోధన, పాలిటెక్నిక్ లో క్రెడిట్ ఆధారిత వ్యవస్థ, అధునాతన తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుతో ఏపీ విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తయారుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగా బడ్జెట్ లో ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు కేటాయించడమేగాక నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖలకు మరో రూ.1228 కోట్లు కేటాయించారు.
దేశంలోనే తొలిసారిగా ఏపీ ప్రభుత్వం నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టింది. మారుతున్న కాలానికి అనుగుణంగా పరిశ్రమల అవసరాలను తీర్చేందుకు రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటీఐలలో స్కిల్ హబ్ లను ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద ప్రత్యేకించి బీసీ విద్యార్థుల కోసం 4 కొత్త పారిశ్రామిక శిక్షణ సంస్థలను బడ్జెట్ లో ప్రతిపాదించారు. మొత్తంగా మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్యకు మహర్దశ పట్టబోతోంది.

## భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ప్రపంచ బ్యాంకు కీలక సూచనలు

(మొదటి పేజీ తరువాయి)
భారత్ వృద్ధి రేటు 7.8 శాతం చేరుకోవాలంటే దేశీయ స్థూల జాతీయ ఆదాయం ప్రస్తుతం ఉన్న దాంతో పోలిస్తే సుమారు ఎనిమిది రెట్లు పెరగాలని తెలిపింది. ఆర్థిక రంగంతో పాటు భూ, కార్మిక రంగంలో సంస్కరణలు అవసరమని అభిప్రాయపడింది. ఇందుకోసం ప్రస్తుత కార్యక్రమాలు కొనసాగించడంతో పాటు నూతన సంస్కరణలను విస్తరించాలని పేర్కొంది. భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే సగటు వృద్ధి రేటు 7.8 శాతంగా ఉండాలని పేర్కొంది. వేగవంతమైన సంస్కరణల ద్వారానే ఇది సాధ్యమవుతుందని తెలిపింది.
2000-2024 మధ్య కాలంలో భారత్ వృద్ధి రేటు సగటున 6.3 శాతంగా ఉందని వెల్లడించింది. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారడానికి ఇటీవలి కాలంలో భారత్ అనేక నిర్మాణాత్మక సంస్కరణలను చేపట్టిందని తెలిపింది. వీటిలో భాగంగానే మౌలిక సదుపాయాల కల్పన, మానవ మూలధనాన్ని మెరుగుపరచడం, స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం వంటి సంస్కరణలు చేపట్టిందని వెల్లడించింది.

## రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టాలెక్కించేలా బడ్జెట్

**మొదటి పేజీ తరువాయి)**గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా.. అభివృద్ధికి బాటలు వేసేదిగా ఈ బ్జడెట్ ఉందని ఆయన అభివర్ణించారు. ప్రాధాన్యతల వారీగా అన్ని శాఖలకు కేటాయింపులు పెరగడంతో పాటు.. మూల ధన వ్యయాన్ని రూ.40,636 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాబడి పెంపుదలకు బాటలు వేసినట్లు అయిందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, శాఖలకు తగిన కేటాయింపులు, సంక్షేమ ఫలాలపై తగిన దూరదృష్టితో ముందుకు వెళ్తున్న సీఎం చంద్రబాబు నాయుడికి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బ్జడెట్ రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు రైతాంగానికి మేలు చేసే బ్జడెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడికి ఆయన అభినందనలు తెలిపారు. ఇక ఈ బ్జడెట్ కూర్పులో ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ శాఖల అధికారులకు సైతం ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు చెప్పారు.

## సజ్జల స్క్రిప్ట్ ప్రకారమే

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 28:**
ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళి రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు వెలుగు చూశాయి. పోసానిని పోలీసులు నిన్న సుదీర్ఘంగా విచారించారు. అనంతరం ఆయనను కోర్టులో హాజరుపరిచారు. ఆయనకు కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీని విధించింది. పోసాని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పలు కీలక విషయాలను వెల్లడించారు. గత ఏడాది కులాలు, వర్గాలపై తాను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసినట్లు ఆయన పోలీసులకు వాంగ్మూలం ఇచ్చినట్లుగా సమాచారం.పవన్ కల్యాణ్, లోకేశ్ కుటుంబ సభ్యులను దూషించానని, తాను చేసిన వివాదాస్పద వ్యాఖ్యల వెనుక సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందని చెప్పినట్లుగా సమాచారం. సజ్జల రామకృష్ణారెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్ మేరకు తాను విమర్శలు చేశానని, జనసేనాని అభిమానులను రెచ్చగొట్టే ఉద్దేశంతో మాట్లాడినట్లు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో చెప్పినట్లుగా తెలుస్తోంది.తాను మాట్లాడిన అంశాలకు సంబంధించిన వీడియోలను సజ్జల తనయుడు భార్గవరెడ్డి సామాజిక మాధ్యమంలో వైరల్ చేసేవాడని చెప్పారని తెలుస్తోంది. పోసాని కృష్ణమురళి చెప్పిన అంశాలతో రిమాండ్ రిపోర్టును పోలీసులు రైల్వేకోడూరు కోర్టుకు సమర్పించారు.

## కలర్ ఎక్కువ ..కంటెంట్ తక్కువ

### బడ్జెట్ తీరుపై మాజీమంత్రి బుగ్గన విమర్శలు

అమరావతి,:: ఏపీ బడ్జెట్ బుక్‌లో కలర్ ఎక్కువ.. కంటెంట్ తక్కువ అని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సెటైర్లు వేశారు. అప్పుల లెక్కలపై మీరు కరెక్టా.. కాగ్ కరెక్టా? కూటమి నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుగ్గన మీడియాతో మాట్లాడారు. అప్పుల లెక్కలపై కూటమి సర్కార్ చేస్తున్న సర్కస్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందన్నారు. కూటమి సర్కార్ బ్జడెట్‌ను మసిపూసి మారేడుకాయ చేసింది. బ్జడెట్‌లో అప్పుల లెక్కలు మాయం చేశారు. 9నెలల్లోనే రికార్డ్ స్థాయిలో లక్షా 30వేల కోట్లకుపైగా అప్పులు ఉన్నాయని ఆరోపించారు.

# మైనార్టీల ముఖాల్లో చిరునవ్వులు నింపిన కూటమి ప్రభుత్వం..!

**మైనారిటీల ముఖాల్లో మళ్ళీ చిరునవ్వు**

**మైనార్టీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కంకణం**

**గత ఏడాది బడ్జెట్ కంటే రూ. 1058 కోట్లు అదనం**

**సబ్ ప్లాన్ అమలు ద్వారా మైనార్టీల అభ్యున్నతికి కృషి**

**గత ప్రభుత్వంలో మైనారిటీలకు అడుగడుగునా మోసమే**

**2025-2026 వార్షిక బడ్జెట్ పై మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు**

**సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి కేశవ్ కు కృతజ్ఞతలు**



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 28:**
ఆంధ్రప్రదేశ్ 2025-2026 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి రూ. 5434 కోట్లు కేటాయించడంపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రశంసల జల్లు కురిపించారు. రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రాధాన్యత కల్పించడమే ఇందుకు నిదర్శనమని శుక్రవారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో మైనార్టీలకు అడుగడుగునా మోసమే ఎదురైందని, మైనార్టీ వర్గాలను మభ్యపెట్టి అప్పటి ప్రభుత్వం సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన బడ్జెట్ మొత్తాన్ని ప్రకటించడం తో మైనార్టీల ముఖాల్లో మళ్ళీ చిరునవ్వు చిగురిస్తున్నదని అన్నారు.

### అదనంగా రూ.1058 కోట్లు

మైనార్టీల అభివృద్ధికి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కంకణబద్ధంగా కృషి చేస్తున్నదని,2024-2025 బడ్జెట్లో రూ. 4376 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత 2025-2026 బడ్జెట్లో అదనంగా రూ. 1058 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా ఇతర శాఖల ద్వారా మైనార్టీలు లబ్ధి పొందేందుకు వీలుగా సబ్ ప్లాన్ కు రూ. 2512 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. 2024-2025 బడ్జెట్ లో మైనారిటీ సబ్ ప్లాన్ అమలకు రూ. 1568 కోట్లు కేటాయించడం జరిగిందని, ప్రస్తుత బడ్జెట్లో అదనంగా రూ. 944 కోట్లు బడ్జెట్ కేటాయించడం మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత స్పష్టం అవుతున్నదని పేర్కొన్నారు.

### నిలిపివేసిన పథకాల పునరుద్ధరణ

2014-2019 టిడిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసినప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ పథకాలన్నిటిని నిలిపివేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం నిలిపివేసిన పథకాలను తిరిగి పునరుద్ధరించి కార్యాచరణ బద్ధంగా శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజాన్లకు నిలిపివేయబడిన గౌరవ వేతనాలకు సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరంకు రూ.45 కోట్లు చెల్లింపులు కూడా చేశామని పేర్కొన్నారు.

### మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత

ప్రస్తుత బడ్జెట్లో ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కోసం రూ.560 కోట్లు, ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసా కు రూ. 173.57 కోట్లు, ఆర్టిఎఫ్ అండ్ ఎండిఎఫ్ కు రూ. 229 కోట్లు, డాక్టర్ ఏపీజే కలాం ఓవర్సీస్ పథకానికి రూ. 20 కోట్లు,రూ. 90 కోట్లు ను ఇమాములు, మౌజనులకు వేతనాలకు, హజ్ యాత్రికుల కు రూ. 14 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ.10.80 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అలాగే క్రైస్తవ మైనారిటీల ఉపాధి ఆర్థిక చేయూత కోసం రూ. 20 కోట్లు,రూ. 30.49 కోట్లు పాస్టర్లకు కేటాయించడం జరిగిందన్నారు. జెరూసలేం యాత్రికులకు రాయితీ కోసం రూ. 1.50 కోట్లు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ పథకానికి రూ. 1.50 కోట్లు, ఆర్టిఎఫ్ అండ్ ఎంటిఎఫ్ కు రూ. 12 కోట్లు మొత్తాన్ని ప్రధానంగా కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న హజ్ భవనాల పూర్తి, మసీదులు,ఈద్గాలు, శాదిఖానాలు, చర్చిలు తదితర వాటికి మరమ్మతుల కోసం నిధులు విడుదల చేసి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

### సబ్ ప్లాన్ ద్వారా మరింత లబ్ది

మైనారిటీ సబ్ ప్లాన్ అమలు ద్వారా ఇతర శాఖల ద్వారా మైనార్టీలకు మరింత మేలు చేకూరుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు కోసం 2024-205 ఆర్థిక సంవత్సరంలో రూ. 2808.75 కోట్లు బడ్జెట్లో కేటాయించగా, ప్రస్తుత 2025-2026 బడ్జెట్లో అదనంగా రూ. 112.70 కోట్లు కేటాయించి మొత్తం రూ. 2921.98 కోట్లు మొత్తంతో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపేట వేసిందని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా రూ. 2512.98 కోట్లు, మైనార్టీ సంక్షేమ విభాగం ద్వారా రూ. 2921.45 కోట్లు, మొత్తం రూ. 5434.43 కోట్లు బడ్జెట్ తో 2025-2026 వార్షిక ప్రణాళిక అమలు చేయబోతున్నామని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చి నిధుల కేటాయింపు చేయడంపై మైనార్టీ వర్గాల ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు మైనార్టీ వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్య ఘనం - కేటాయింపులు శూన్యం.

**-అంతా అంకెల గారడి.. అభూత కల్పన. -దశ - దిశ లేని.. పస లేని బడ్జెట్ ఇది.**

**-కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఏఐసీసీ మెంబర్ జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 28:
శుక్రవారం అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన 2025 బడ్జెట్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు రైతంగానికి నిరుద్యోగులకు సరైన బడ్జెట్ కేటాయించకపోవడం అంకెల గారడి బడ్జెట్ గా అభివర్ణిస్తున్నామని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు మరియు ఏఐసిసి మెంబర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల.ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారు.సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారు.ఇది మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వం అని తొలి బడ్జెట్తోనే నిరూపితం అయ్యింది. సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్. అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనే. రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురుచూస్తుంటే
రూ.11 వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటే..
కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయం. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే



ముష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే. తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారు. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లు అయితే.. రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే దాదాపు రూ.3వేల కోట్ల మేర విద్యార్థుల సంఖ్య తగ్గించదలుచుకున్నారా ? దీపం 2 పథకానికి ఏడాదికి అవసరం అయిన నిధులు సంఖ్య రూ.4500 కోట్లు.
బడ్జెట్లో ఉచిత సిలిండర్ల పథకానికి కేటాయింపులు రూ.2601 కోట్లు. కోటిన్నర లబ్ధిదారులు ఉండగా సగం మేర కోత పెట్టదలుచుకున్నారా ?- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ లో నెలకు రూ.350 కోట్లు కేటాయించే పథకానికి.. నిధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రాలేదు. నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారు. కోటిన్నర మంది మహిళలను అన్యాయం చేశారు. రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి ఒక్క రూపాయి కేటాయించకుండా డ్వాక్రా మహిళలను మోసం చేశారు. నిరుద్యోగ భృతి పథకం ఊసే లేదు. జాబ్ క్యాలెండర్ ప్రస్తావనే లేదు. నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి బడ్జెట్ లో -ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను వంచించారు. - రాష్ట్ర రాజధానికి ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని చూడటం మీ అవివేకానికి నిదర్శనం. - రాష్ట్ర ప్రజలను మోసం చేసి , ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసి పూసి మారేడు కాయ చేశారు. ఈ బడ్జెట్లో విజన్ లేదు, విజ్ఞం లేదు, కేవలం ఇంద్రజాలమే. - మిషన్ లేదు మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమే. అని అన్నారు.

## నంద్యాలలో మెగా చికెన్ మేళకు భారీ స్పందన.





ఆంధ ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 28: చికెన్ అంటే ఇష్టపడని మాంసాహార ప్రియులు ఉండరు. ఆదివారం వచ్చిందంటే తమకు ఇష్టమైన చికెన్ ను తినడం కోసం ఎంతైనా ఖర్చు చేస్తుంటారు. ప్రస్తుతం బర్డ్ ఫ్లూ ప్రచారాలతో తగ్గిన చికెన్ అమ్మకాలను పెంచుకునేందుకు నంద్యాల రైతుబజార్ దగ్గర మెగా చికెన్ మేళ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్, మార్కెట్ డైరెక్టర్ తులసిరెడ్డి, డాక్టర్ బాబన్ తదితరులు హాజరయ్యారు. స్థానిక చికెన్ దుకాణాల యజమానుల ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా చికెన్, చికెన్ పకోడి, చికెన్ లాలీపాప్ , ఉడకబెట్టిన కోడిగుడ్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ చికెన్ మంచి పోషకాహారమని దీనిని తినడం సురక్షితమే అన్నారు. 70 డిగ్రీల సెంటిగ్రేడ్ కంటే ఎక్కువ వేడిలో చికెన్, గుడ్లు వండడం వలన ఒక వేళ బర్డ్ ఫ్లూ వైరస్ ఉన్నా చనిపోతుందన్నారు. ప్రజలలో ఉన్న అపోహలను తొలగించేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు అపోహలు నమ్మవద్దని హ్యాపీగా చికెన్ తినొచ్చని తెలిపారు. అనంతరం ప్రజలకు చికెన్ పకోడా, ఉడకపెట్టిన గుడ్లు, చికెన్ లాలీపాప్స్ లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , అడ్వకేట్ ఖలీల్ , ప్రసాద్ , బుగ్గ రాముడు , గాలి చంద్రశేఖర్ , మారుతి ప్రసాద్ మరియు చికెన్ షాపులో యజమానులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కనీస వేతనం సమ్మె ఒప్పంధాలు అమలు చెయ్యాలి.

## -సీఐటీయూ డిమాండ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఫిబ్రవరి 28:
ఆశ వర్కర్స్ కు కనీసవేతనాలు చెల్లించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశా వర్కర్స్ గామార్పు చేయాలని, ప్రభుత్వ సెలవులు, క్యాజువల్ లీవ్స్, వేతనంతో కూడిన మెటర్నటి లీవ్ , రికార్డ్స్ , వయోపరిమితి 62 కు పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్, మట్టి ఖర్చులు తదితర ఒప్పంద జీవోల కై 2025 మార్చి6 న విజయవాడలో జరిగే రాష్ట్ర ధర్నా కార్యక్రమంలో ఆశా వర్కర్స్ అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ ఆశవర్కర్స్ యూనియన్ (సీఐటీయూ )జిల్లా గౌరవ అధ్యక్షులు వి. ఏసు రత్నం ఆశవర్కర్స్ యూనియన్ జిల్లాఅధ్యక్షులు జి నాగమణి కార్యదర్శి జి. రమణకుమారి ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.
ఆశ వర్కర్స్ సమస్యలపై ప్రభుత్వంతో చర్చలు జరిగి ఒప్పంద కాపీని విడుదల చేసి సంవత్సరం దాటింది. నేటికీ ప్రభుత్వం జీవోలు విడుదల చేయలేదు. పని ఒత్తిడితో అనారోగ్యం పాలౌతున్న ప్పటికి సెలవులు లేవు. ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశా వర్కర్స్ గర్భవతులైతే మేటర్నిటీ లీవ్ లేదు. ఈ సంవత్సర కాలంలో అనేక మంది ఆశ వర్కర్స్ ప్రాణాలు కోల్పోయారు.. పి ఎం జె జె బి వై వర్తింప చేస్తామనీ ప్రభుత్వం చెప్పినా బీమా కంపెనీలకు ప్రిమియం చెల్లించక పోవడంతో భీమా సౌకర్యానికి నోచుకోలేదు. కార్మికులుగా గుర్తించాలని అనేక ఏళ్లుగా పోరాడుతున్న ప్రభుత్వాలు లెక్క చేయటం లేదు. కానీ ప్రభుత్వ ఉద్యోగులు వలే 60 సంవత్సరాలకు రిటైర్మెంట్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు




వయోపరిమితి 62 కి పెంచినా, ఆశా లకు వర్తింప చేస్తామని చెప్పినా అది నేటికీ అమలుకు నోచుకోలేదు. రిటైర్మెంట్ సౌకర్యం అమలు జరగలేదు. ఆశా వర్కర్స్ చాకిరీని పొగడ్తలతోనే ప్రభుత్వాలు సరిపెడుతున్నాయి. కనీస వేతనాలు చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడంలో అత్యంత నిర్లక్ష్యంగా ఉన్నాయి. మనం చేస్తున్న పోరాటాలు ప్రభుత్వం చెవికెక్కించుకోవడం లేదు.
కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించి వేస్తుంది. అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న చట్టాలను లేబర్ కోడ్స్ గా మార్చి యజమానులకు కార్మికులను బానిసలుగా చేస్తున్నది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తుంది. ప్రజాధనాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతున్నది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడం లేదు. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదు. ఎన్నికలకు ముందు ఒక మాట పీఠం ఎక్కాక మరొక మాట మాట్లాడటం నేటి పాలకులకు పరిపాటి అయ్యింది. వైద్య ఆరోగ్య రంగానికి నిధులు కేటాయింపులు నానాటికి తగ్గుతున్నాయి. ప్రజారోగ్యానికి భద్రత కరువయ్యింది. కనీస వేతనాలు కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ను ఆశాలుగా మార్పుచేయటం, ఒప్పంద జీవోలు అమలుకై ఆశా వర్కర్స్ ఐక్యంగా పోరాడాలి.సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గం . ప్రభుత్వాన్ని కదిలించే విధంగా మన పోరాటం జరగాలి. అందుకే 2025 మార్చి 6న జరిగే రాష్ట్ర ధర్నాలో ఆశ వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.
డిమాండ్స్
1.కనీస వేతనాలు చెల్లించాలి .
2.కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా మార్పు చేయాలి.
3. ఒప్పంద జీవోలని విడుదల చేయాలి.
4.ఏ ఎన్ ఎం శిక్షణ పొందిన వారికి పర్మినెంట్ పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలి.
5.దశలవారీగా ఆశా వర్కర్స్ కు ఏఎన్ఎం శిక్షణ ఇవ్వాలి. సర్టిఫికెట్స్ ఇవ్వాలి.
6.ఆరోగ్య రంగానికి బడ్జెట్లో నిధులు పెంచాలి ఆరోగ్య భద్రతా చట్టం చేయాలి.ఆశావర్కర్స్ తో అదనపు పనులు చెయ్యకుండా పని బారాన్ని తగ్గించాలి
సమస్య ల పరిస్కారం కోసం పోరాటాలు చెయ్యాలని కోరారు

## యేసు కృపా మినిస్ట్రీ 23వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 28: నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ నందు యేసు కృపా మినిస్ట్రీ నిర్మించి 23 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఫౌండర్ అందనం సుధాకర్ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ యేసు కృపా మినిస్ట్రీ నిర్మించి 23 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇన్ని సంవత్సరాలుగా వారు ప్రజలకు ఏసుక్రీస్తు సువార్తను అందించడం చాలా సంతోషమైన విషయం అన్నారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవికుమార్, ఉప్పరి సురేష్ కుమార్, తాటికొండ బుగ్గ రాముడు, దీపక్ రెడ్డి, స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాంతులు, విరేచనాలతో ఇద్దరు మృతి పట్ల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సంతాపం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఫిబ్రవరి 28'
నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో కలుషిత నీరుతాగి ఇద్దరు మృతి చెందడం పట్ల నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. మృతులు రహంతుల్లా (50), శివపురం గ్రామానికి చెందిన బసిరూన్ (60) ఆత్మకూరులో బంధువుల ఇంటికి వచ్చి కలుషిత నీరు తాగి మృతి చెందడం భాధేస్తోందని ఎంపీ శబరి అన్నారు. మృతులకు సంతాపం తెలిపి , వారి కుటుంబ సభ్యులకు ఎంపీ శబరి సానుభూతి తెలిపారు. వెంటనే పారిశుధ్య పనులు మెరుగుపరచాలని, బాధితులకు అన్ని వైద్య సేవలు అందించాలని, పారిశుధ్య పనులు మెరుగు పరచాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబును ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు . అస్వస్థతకు గురైన ఆరుమందికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. వాంతులు, విరే చనాలు కావడంతో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో ఇద్దరు మృతి చెందారన అన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# నంద్యాల మున్సిపల్ వాటర్ వర్క్స్ లో భారీ దోపిడీ...!





## ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి జేబుల్లో వేసుకున్నారా.?


- ప్రముఖులకు కమర్షియల్ కనెక్షన్ ఇవ్వకుండా డొమెస్టిక్ కనెక్షన్లు ఇచ్చి దోపిడిచేశారు.
- డిపాజిట్లు లాస్...నీటి పన్ను లాస్.
- కోట్లాది రూపాయల ప్రభుత్వా ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు మరియు పిట్టర్లు.
- ప్రస్తుతం 228 కనెక్షన్ లు కట్ చేసిన అధికారులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 28:**
పేద,మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే మాటలు పడాల్సివస్తుందని మర్యాద కాపాడుకోవడానికి అప్పో ,సొప్పో చేసి నిజాయితీగా ఉంటారు.లక్షలు,కోట్లు ఆదాయం ఉన్నవారు మాత్రం ప్రభుత్వానికి గండి కొట్టడం మా నైజాం అని ప్రవర్తిస్తున్నారు.ప్రభుత్వానికి డిపాజిట్లు కట్టకుండా,నీటి పన్నులు తక్కువ చెల్లిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు.నంద్యాల మున్సిపల్ వాటర్ వర్క్స్ లో నీటి కోలాయిలు కనెక్షన్ లో భారీ దోపిడీ చేశారు.కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి గండి కొట్టారు.చీకటి ఒప్పందాలతో డిపాజిట్ కట్టించుకుంది ఒకటి కనెక్షన్ ఇచ్చింది ఒకటీ.పై పెచ్చు నెల,నెల చెల్లించే పన్ను సైతం కమర్షియల్ కాకుండా డొమెస్టిక్ పన్నులు వసూళ్లు చేస్తూ కోట్లాది రూపాయలు వెనకవేసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.నీటి కొళాయి లు బడబాబులకు ఇవ్వడంతో కె.ఎస్.కె.న్యూస్ వార్తలు ప్రచురించడం అధికారుల్లో చలనం వచ్చి ప్రస్తుతం 228 కనెక్షన్ లు కట్ చేసి చేతులు దులుపుకున్నారు.వివరాలు మాత్రం గోప్యంగా పెట్టారు.కోట్లాది రూపాయలు దోపిడీ కళ్ళ ముందు కనిపిస్తున్నా చర్యలు శూన్యం.వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణంలో 42 వార్డ్ లు ఉన్నాయి.నంద్యాల జిల్లా కావడంతో ఆసుపత్రులు,అపార్ట్మెంట్స్,హెూటల్స్,విద్యాసంస్థలు, హాస్టల్స్,షాపింగ్ మాల్స్ అధికంగా కొత్తగా వెలుస్తున్నాయి.ప్రతి ఒక్కరికీ నీటి అవసరం ఎంతో అందరికీ తెలిసిందే.బయట మంచి నీళ్ల కొనాలంటే ఒకొక్క క్యాను 20,నుంచి 30 రూపాయలు పెట్టి కొనల్సిందే.మున్సిపల్ వాటర్ కనెక్షన్ తీసుకుంటే డొమెస్టిక్(ఇంటికి ఇచ్చే కొళాయి) డిపాజిట్ ,ఖర్చులు దాదాపు 15 వేలు అవుతుంది.హాస్పిటల్స్,అపార్ట్మెంట్స్,హాస్టల్స్,వ్యాపార సముదాయాలకు కమర్షియల్ కనెక్షన్లు ఇవ్వాలి.కమర్షియల్ కనెక్షన్లు ఇవ్వాలంటే వాటి నీ పరసిలించి డిపాజిట్ మినిమం 50 నుంచి లక్షల్లో ఉంటుంది.మున్సిపల్ వాటర్ ఇంటికి ఉపయోగించేవారు నెలకు 80 రూపాయల ప్రకారం కట్టాల్సివుంది.కమర్షియల్ కనెక్షన్ వారికి ఒక మీటరు ఏర్పాటుచేసి వెయ్యి లీటర్ల కు 20 రూపాయలు చెల్లించాల్సి ఉంది.నంద్యాల పట్టణంలో ఇంటి కొళాయి లా కనెక్షన్ లు దాదాపు 33 వేలు ఉన్నాయి.అదే కమర్షియల్ కనెక్షన్లు చూస్తే మతి పోతుతుంది.ఇంత పెద్ద ఊరులో కేవలం 308 మాత్రమే ఉన్నాయి.ఇక్కడే అసలు కథ మొదలవుతుంది. కొన్ని రోజులుగా సేకరించిన సమాచారం మీ ముందుకు తెస్తున్నాను.వాస్తవమో,వాస్తవమో మీరే ఒక్కసారి ఆలోచించండి.పన్నులు కట్టేదిమానం లబ్ధి పొందేది మరొకరు.కేవలం మంచినీటిని మనకు మున్సిపల్ అధికారులు అందించాలంటే వెలుగోడు నుంచి మోటార్ల ద్వారా మనకు వచ్చే నీటి కోసం కరెంట్ కు ,జీతాలకు దాదాపు 20 లక్షలు పైనే ఖర్చు అవుతుంది.నంద్యాల పట్టణంలో కొన్నేళ్ల నుంచి అధికారులు, పిట్టర్లు డిపిడి అంతులేకుండా పోయింది.ఆసుపత్రులకు,అపార్ట్ మెంట్,హెూటల్స్,హాస్టల్స్ కు కమర్షియల్ కనెక్షన్లు ఇవ్వకుండా ఇంటి కనెక్షన్లు ఇచ్చారు.వారితో ఇంటి కనెక్షన్ డిపాజిట్లు కట్టించుకొని కమర్షియల్ కనెక్షన్లు ఇచ్చారు.డిపాజిట్ లు దోపిడీ కి అధికారులు, పిట్టర్ లు కలిసి పంచుకున్నట్టు సమాచారం.మరో విశేషం ఏమంటే ఇప్పటి వరకు వారికి మీటర్లు కూడా ఏర్పాటు చేయకుండా వేలకు,వేల లీటర్లు వాడుకుంటున్నా నెలకు 80 రూపాయలు వసూలు చేసి ప్రభుత్వానికి భారీ గండి కొట్టారు.కమర్షియల్ డిపాజిట్లు కట్టించుకోకుండా,నెల నెల కనీసం ఒకొక్కరు వద్ద 3 నుంచి 5 వేలు వసూళ్లు చేయకుండా కేవలం 80 రూపాయలు వసూళ్లు చేసి వారి వద్ద నెల,నెల ఎంతో కొంత వసూళ్లు చేసుకుంటూ భారీగా దోపిడీ చేశారు.భారీ దోపిడీని వెలుగులోకి తీసుకొని రావడంతో ప్రస్తుతం 228 కనెక్షన్ లు కాట్ చేశారు.ఇవి కాకుండా ఇంకా ఎంత మందికి ఇలా కనెక్షన్లు ఇచ్చి ఉంటారో దేవుడికే తెలియాలి.పట్టణంలోని ప్రధాన వైద్యుల ఆసుపత్రులకు కమర్షియల్ కాకుండా ఇంటి కనెక్షన్లు ఇచ్చారు.మరో విశేషం ఏమంటే అపార్ట్మెంట్స్ కు ఇచ్చారంటే వారి ధైర్యానికి ఒప్పుకోవాలి.ఇటీవల రైల్వే స్టేషన్ సమీపంలో ఒక అపార్ట్ మెంట్ లో 4 కనెక్షన్లు రికార్డులో కూడా లేకుండా ఇచ్చారంటే వారికి హాట్స్ ఆప్ చెప్పాల్సిందే.ప్రస్తుతం అధికారులు కాట్ చేసిన వివరలైనా మీడియా కు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కోట్లాది రూపాయలు దోపిడీ పై బాధ్యులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో చీకటి ఒప్పందాలతో మమా అనిపిస్తారో వేచిచూడాలి.నంద్యాలలో ఏమి కాదు కార్గిల్ వీరుడు మృతిచెందిన,వికలాంగుడు కుంటి నా కొడకా అని తిట్టినా,ఏసిబి,విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేసి రెండేళ్లు కావస్తున్నా చర్యలు లేకపోవడం అందరికీ తెలిసిందే.నాయకుల ఆశీస్సులు అధికారులకు ఉన్నంతవరకు ఎవరూ ఏమీ చేయలేరు. నీతి వ్యాఖ్యలు చేసే కొందరు వైద్యులు ఇలా ప్రభుత్వాన్ని గండి కొట్టడం వారికె చెల్లుబాటు అవుతుంది

---

# నీలితోట వీధి ఘటనపై సమగ్ర విచారణకు ఎమ్మెల్యే బుడ్డా ఆదేశం.!

- మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సంతాపం.
- అన్నివిధాలుగా ఆదుకుంటామని హామీ.
- ఘటనపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్, జేసి సమీక్షా.
- కాలనీలో శానిటేషన్, మెడికల్ క్యాంప్ ఏర్పాటు.
- అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్, అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం.



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఫిబ్రవరి 28: ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నీలితోట్ల వేధిలో వాంతులు, విరేచనాలతో ఇద్దరు మృతి చెందిన ఘటనపై శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే మృతికి గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ను ఆదేశించారు. కాలనీలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గురువారం రాత్రి నుంచి మున్సిపల్ కమిషనర్, టిడిపి నాయకులు వార్డులో పర్యటించి పరిస్థితి పర్యవేక్షించారు. ప్రభుత్వ వైద్యుల చే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి బాధితులకు చికిత్స అందిస్తున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ గారు ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం నందు మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వాంతులు, విరేచనాలతో మృతి చెందిన రహంతుల్లా (55), బషిరూన్ బీ(65)ల మృతిపై విచారణ చేపట్టాలని ఆదేశించారు.కలుషిత నీరు త్రాగి మృతి చెందారనే వస్తున్న కథనాల్లో వాస్తవం లేదని.. వెలుగోడు నుంచి వస్తున్న త్రాగునీటి సరఫరా పైప్ లైన్ లను తనిఖీ చేసి నీటి శాపిల్స్ ను ల్యాబ్ కు పంపి పరీక్షలు నిర్వహించగా ఎలాంటి కలుషితం అవ్వలేదని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా పరిస్థితి సర్దుమనిగే వరకు వార్డులోనే ఉండి తగిన చర్యలు తీసుకోవాలి మున్సిపల్ కమిషనర్ ను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశించారు.

---

# కష్టజీవుల వేతనాలు పెంపు ఊసే లేని బడ్జెట్.

**-చెమటోడ్చి సంపద సృష్టించే కార్మిక వ్యతిరేక బడ్జెట్. -పి .సుంకయ్య ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఫిబ్రవరి 28:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పెట్టిన బడ్జెట్లో కష్ట కష్టపడి చెమటోడ్చి సంపద సృష్టిస్తున్న కార్మికులు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్న స్కీం వర్కర్స్ ఆశా, అంగన్వాడి ,మధ్యాహ్న భోజన పథకం ,స్కూల్ స్కావెంజర్స్ ,అలాగే ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న మున్సిపల్ ,మెడికల్ ,విద్య అనేక రంగాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల పెంపు ఊసే లేదని అసంఘటితనంగా కార్మికులైన ఆటో ,హమాలీ, స్ట్రీట్ వండర్స్ అనేక విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంపు కానీ వారికి సంక్షేమానికి గాని పనికి భద్రత కానీ సమాజంలో శ్రమజీవులకు గౌరవంగా జీవించడానికి కావలసిన సౌకర్యాలు కానీ లేకపోవడం సిగ్గుచేటు ఈ బడ్జెట్ కేవలం అభివృద్ధి పేరుతో మాటల గారడి తప్ప కష్టజీవుల కడుపు కొట్టి బడ్జెట్ గా మిగిలిందని కొత్త ప్రభుత్వంలో కార్మికులు స్కీం వర్కర్లు అసంఘటితరంగా కార్మికులు కార్మికులైన భవనిర్మాణ కార్మికులు వారి శ్రమ నుండి వచ్చిన డబ్బులు కూడా కార్మిక సంక్షేమానికి జమ చేయకుండా మరోసారి మోసం చేశారని వారు ఆగ్రహించారు. ఉచితంగా ఇసుక అని ఎక్కడ కూడా దాన్ని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి కొని తినలేని పరిస్థితిలో కార్మికులు పేదలు అష్ట కష్టాలు పడుతున్నారని ధరలను అదుపులోకి రావడంలో రాష్ట్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారన్నారు. అసంఘటితరంగా కార్మికులకు భరోసాగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల బహిరంగ సభలో వాగ్దానాలు చేసి అధికారములోకి వచ్చాక బడ్జెట్ కేటాయించకపోగా పేదల ఊసే ఎత్తకపోవడం ఎంత దారుణము అర్థం అవుతుందన్నారు .ప్రతి ఇంటిలో ఒకరిని వ్యాపారస్తులుగా మారుస్తామని మాటలు చెబుతూ బడ్జెట్లో ప్రత్యేకమైన నిధులు లేకుండా మాట్లాడడం మోసం కాదని ప్రశ్నించారు బడ్జెట్లో మరో చారి ఆలోచించి కార్మికుల వేతనాల పెంపు కోసం వెంటనే చర్యలు తీసుకొని బడ్జెట్ కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు లేకుంటే వేతనాల పెంపు కోసం అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకోవడం కోసం కార్మికుల సిద్ధమవుతారని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

---

## మిగతా ఉద్యోగాల కంటే..ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది.!

**-ఎం ఈ ఓ జి. నారాయణ సేవలు గొప్పవి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 28:
ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది, పవిత్రమైనదని మహానంది ఎం ఈ ఓ రామసుబ్బయ్య అన్నారు.
మహానంది మండలం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మహానంది మండల ఎం ఈ ఓ -2 గా భాద్యతలు చేస్తూ జి. నారాయణ శుక్రవారం పదవీ విరమణ సభ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం ఈ ఓ రామసుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి జాయినింగ్, పదవి విరమణ సాధారణమైన ఆ ఉద్యోగంలో ఎంత నిబద్ధత, జాగ్రత్తగా, అందరి మన్ననలు పొందడం ఉపాధ్యాయుడు నారాయనకే సాధ్యం అన్నారు. క్రమశిక్షణ గల విద్యార్థులను తయారు చేయడం, ఎం ఈ ఓ గా విధి నిర్వహణలో ఉపాధ్యాయులచే భాద్యతగా పనిచేయించడం నారాయణకే సొంతం అన్నారు. నంద్యాల ఎం ఈ ఓ శివరామప్రసాద్, ఉయ్యాలవాడ ఎం ఈ ఓ ప్రతాప్ రెడ్డి, తిమ్మాపురం హెచ్ ఎం టీ. శ్రీకాంత్, ఏపీ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, గోపవరం హెచ్ ఎం భాస్కర్, విద్యాధాన్ సోసైటీ అధ్యక్షులు, గాజులపల్లి ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, చెన్నయ్య, తదితర ఉపాధ్యాయులు, నారాయణ కుటుంబ సభ్యులు పాల్గొని పదవీ విరమణ చేసిన జి. నారాయణ సేవలు కొనియాడి ఘనంగా సత్కరించారు.

---

## టైలర్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 28:కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ జయంతిని పురస్కరించుకుని టైలర్స్ సంఘాల ఆధ్వర్యంలో టైలర్స్ దినోత్సవం వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా రామకృష్ణ డిగ్రీ కాలేజ్ నందు గల వివేకానంద ఆడిటోరియం నందు టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి రామకృష్ణారెడ్డి , కళారాదన రవికృష్ణ మరియు ఎన్టీఆర్ షాది ఖానా నందు టిడిపి రాష్ట్ర యువ నాయకుల ఎన్ఎండి ఫయాజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి మరియు టైలర్ల సంఘం నాయకుల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . అనంతరం నంద్యాల నలుమూలల నుంచి విచ్చేసిన టైలర్లు కుట్టుమిషన్ సృష్టికర్త విలియమ్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మమాట్లాడుతూ టైలర్ల హక్కుల సాధన కొరకు అందరూ సమిష్టిగా పోరాడలని పిలుపునిచ్చారు. టైలర్స్ డే ఆవశ్యకతను, విశిష్టతను వివరించారు. అనంతరం అర్హులైన నిరుపేదలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ బడ్జెట్ ప్రజాసంక్షేమం కోసం కాదు ప్రజల పైన భారాలు వేసే బడ్జెట్.- సిపిఎం




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 28: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ మూడు లక్షల ఇరవై రెండు వేల కోట్ల కు పైగా ప్రవేశపెట్టి ప్రజల పైన అదనపు బారాలు వేయనున్నామని సిద్ధంగా ఉండాలని తెలియజేసినట్లుగా ఉందని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహులు, కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగంలు అన్నారు.
అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పుడు అమలు చేస్తాం ఇప్పుడు అమలు చేస్తాం అంటూ ప్రజలకు అరచేతుల వైకుంఠం చూపించే విధంగా పాలన కొనసాగుతుందని, నేడు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో సూపర్ సిక్స్ పథకాలలో కేవలం మూడింటికి మాత్రమే నిధులు కేటాయించి మిగిలిన మూడింటిని అమలు చేస్తామో లేదో తెలియజేయలేదని ముఖ్యంగా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ప్రతి ఇంట్లో ఎంత మంది మహిళలు ఉంటే అంతమందికి నెలకు 1500 రూపాయలు ఇస్తామని అదేవిధంగా నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని ప్రతి ఏటా 5 లక్షల పైగా ఉద్యోగాలు ప్రకటించి రానున్న కాలంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన వాటికి ఊసే లేదని నైపుణ్యం కోసం కేటాయించిన 1200 కోట్లకు పైగా నిధులు ఏమాత్రం సరిపోవని ముఖ్యంగా గత ప్రభుత్వం రైతులను విస్మరించింది మీ అధికారంలోకి వస్తే రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ప్రగల్భాలను పలికి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో, ఎరువుల ధరలు తగ్గించడం లో ఘోరంగా విఫలం చెందడమే కాకుండా ధరల స్థిరీకరణ కోసం కేవలం 300 కోట్ల నిధులు కేటాయించడం రైతుల పైన ఉన్న ప్రేమ ఏ పాటిదో తెలియజేస్తుందని అన్నారు. ఇప్పటికే పెరుగుతున్న బారాలను ప్రజలు భరించడంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇదేమి చాలునట్లు రానున్న కాలంలో ప్రజల పైన అన్ని రకాల భారాలను పెంచడం కోసమే ప్రవేశపెట్టినట్లుగా బడ్జెట్ ఉందని ఈ బడ్జెట్ అంతా ప్రజాసంక్షేమం కోసం కాకుండా ప్రజల పైన అదనపు పారాలు వేయడం కోసమే ప్రవేశపెట్టినారని ప్రజల పైన భారాలు వేస్తే సిపిఎం పార్టీగా చూస్తూ ఊరుకోబోమని ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజా ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు మౌలాలి,శివ జైలాన్,భాస్కరాచారి, గోపాల్ పాల్గొన్నారు.


## పంటల మద్దతు ధరల అమలుకై, పంట రుణాల రద్దుకై జరుగు ధర్నాను జయప్రదం చేయండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 28: నంద్యాల జిల్లాలో రైతాంగం పండించిన వరి, జొన్న, మిర్చి, మినుములు, కందులు, మొక్కజొన్నలు తోపాటు అన్ని రకాల పంటలను ప్రభుత్వాలే మద్దతు ధరలతో కొనుగోలు చేయాలని మరియు పంటల కోసం రైతాంగం చేసిన అన్ని రకాల అప్పులను రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తో పాటు అన్ని రకాల రైతు సంఘాలతో కలిపి మార్చి 5వ తేదీన నంద్యాల జిల్లా కేంద్రం ఎమ్మార్వో ఆఫీసు ముందు మరియు మార్చి 10వ తేదీన రాష్ట్ర కేంద్రం గుంటూరులో జరుగు ధర్నాల్లో జిల్లా రైతులందరూ పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్, సహాయ కార్యదర్శి సురేష్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మార్క్, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రాంబాబు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు యేసు రత్నం సంయుక్త ప్రకటన ద్వారా కోరారు. నేడు నంద్యాల లోని నరసింహయ్య భవన్లో జరిగిన సమావేశంలో రైతు సంఘాల నాయకులు మరియు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరలు నిర్ణయించడం తప్ప సకాలంలో వాటిని అమలు చేయడంలో చాలా నిర్లక్ష్య వైఖరి అవలంబించడం మూలంగా రైతులుతీవ్రంగా నష్టపోతున్నారని, మధ్య దళారుల దోపిడీకి గురవుతున్నారు. కావున జిల్లా వ్యాప్తంగా రైతులందరూ రాజకీయాలకతీతంగా సంఘటితమై మద్దతు ధరల అమలుకోసం పోరాడాలన్నారు. ఇతర రాష్ట్రాలలో మాదిరి వరి ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించాలని, మిర్చి ధర క్వింటాలకు 20000 రూపాయలు ఇవ్వాలని, జొన్నలు, సీడ్ జొన్నలు, మొక్కజొన్నలు, మినుములు అన్ని పంటలను పూర్తిగా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు.అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నా రైతుల్ని ఆదుకునేందుకు సి 2o50 ఫార్ములా ప్రకారం మద్దతు ధరలు నిర్ణయించి, చట్టబద్ధత కల్పించాలని, పంటల కోసం రైతులు చేసిన అన్ని రకాల అప్పులను రద్దు చేయాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టాలను అమలు చేయాలని, జిల్లాలోని తెలుగు గంగ, కేసీ కెనాల్, ఎస్సార్ బీసీ ప్రధాన కాలువల కింద పంట కాలువలను పూర్తి చేయాలని, కౌలు రైతులకు పంట రుణాలతో పాటు అన్ని సంక్షేమ పథకాలు అమలు,చేయాలని,వ్యవసాయరంగానికి సాగునీటికి, ధరల స్థిరీకరణ కు బడ్జెట్లో మరింత నిధులు పెంచాలని జరుగుతున్న ధర్నాల్లో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## ఆత్మకూరులో మొద్దూనిద్ర పోతున్న అధికారులను వెంటనే తొలగించాలి.

**-భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ.జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్.**



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఫిబ్రవరి 28: ఆత్మకూరు పట్టణంలో నిలితోట్ల వీధిలో అతిసార ప్రభలి ఇద్దరు మరణించడం చాలా భాదకరమైన విషయం ఇందుకు కారణమైన అధికారులను వెంటనే విధులనుండి తొలగించాలని భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ చంద్రుడు లు డిమాండ్ చేశారు. అనంతరం పై మాట్లాడుతూ అతి సారతో మరణించిన ఒక్కో కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేసీయో చెల్లించాలని నీలి తోట్ల వీధిలో అతిసారా ప్రబలి నిన్నటి రోజున ఇద్దరు మరణించడం జరిగిందని, కొందరు అనారోగ్యానికి గురై చికిత్స తీసుకోవడం జరుగుతుందని చనిపోయిన వారికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియో చెల్లించి అతిసారా ప్రబలడానికి కారణమైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని విధులనుండి తొలగించాలని చేయాలని వారు డిమాండ్ చేశారు. అతిసారా లోపించి రెండు రోజులు గడుస్తున్న డీఎంహెచ్ఓ ఈ ప్రాంతాన్ని కనీసం పరిశీలించక పోవడం చాలా బాధాకరమని బాధితులు మృతి చెందక ముందే జాగ్రత్త చర్యలు హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేసి ఉంటే ఇలాంటి ప్రమాదం జరిగే అవకాశం లేదన్నారు. జిల్లా కలెక్టర్ ఈ సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలన్నారు.. క్లోరి నేషన్ సక్రమంగా చేయకపోవడం వల్లే నీరు కలుషితమైందని అందువల్లే అతిసారా ప్రబలిందని వారు ఆరోపించారు సంబంధిత మున్సిపల్ ఏఈ ని బాద్యున్నిగా చేసి తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు.. మృతిచెందిన కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియో ఒకొక్క కుటుంబానికి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వాటర్ ట్యాంకుల ద్వారా శుభ్రమైన నీటిని అందించాలన్నారు. కేసులు ప్రబలకుండా హెల్త్ క్యాంపును ఏర్పాటు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు ఇకానైనా శ్రీశైల నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు మృతి చెందిన కుటుంబాలకు ఎక్స్ గ్రేసీయా చెల్లించేలాగా కృషి చేయాలన్నారు.. గౌడు సెంటర్లో ఉన్న త్రాగు నీటి ట్యాంకు వల్ల రాబోయే రోజుల్లో పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని తక్షణమే ఆ ట్యాంకు క్లోరినేషన్ చేయాలని లేని పక్షంలో కొత్త ట్యాంకు ద్వారా నీరు అందించాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

# మహానందిలో వైభవంగా మహానందీశ్వరుని రథోత్సవం.!

**-భక్తుల శివనామస్మరణతో మారు మోగిన మహానంది క్షేత్రం.**

**-ఆనందోత్సవాల మధ్య కన్నుల పండుగగా సాగిన మహానందీశ్వరుని రథోత్సవం.**



ఆంధ్ర ప్రగతిమహానంది ఫిబ్రవరి 28: మన రాష్ట్రంలోని పేరుగాంచిన ప్రముఖ శైవ క్షేత్రాల్లో ప్రఖ్యాతిగాంచినది రెండవది మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన రథోత్సవం కన్నుల పండుగగా శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఉదయం సుప్రభాత సేవ, బిందెసేవ, 6 గంటలకు అష్టవిధ మంగళ హారతులు, రుద్రాభిషేకం, జలాభిషేకములను నిర్వహించారు. క్షేత్రంలో ప్రత్యేక పూజలు అనంతరం ఆలయం బయట ఉన్న రథశాల యందు గణపతి పూజ పుణ్యావాచనం, రథంగా పూజ, బలిహరణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటలకు తర్వాత ప్రత్యేకంగా అలంకరించిన రథం లో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వేద మంత్రోచ్ఛరణలు మంగళ వాయిద్యాల మధ్య అశేష జనవాహిని మధ్య తీసుకొని వచ్చి రథంలో ఆశీనులు గావించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి రథోత్సవాన్ని నంద్యాల జిల్లా మూడో వాదనపు జిల్లా జడ్జి వాసు, మరో న్యాయమూర్తి రాధా రాణి, ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఏఈఓ మధు కొబ్బరికాయలు కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. వేలాది మంది భక్తులు శివనామస్మరణ చేస్తూ భక్తితో రథాన్ని రథశాల నుండి ఆలయపుర మాడ విడుదలకుండా లాగుతూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. మరోవైపు రథోత్సవం జరుగుతుండగా రథం ముందు భాగంలో డప్పులు వాయిద్యాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఆలయ మాడవీధుల గుండా నూతన దంపతులు అయినా శ్రీ కామేశ్వరీ దేవి మహానందీశ్వరుడు విహరిస్తూ భక్తులను ఆశీర్వ దిస్తున్నాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆలయ మాడవీధుల గుండా విహరిస్తూ చివరకు రథశాల వద్దకు భక్తుల శివనామస్మరణ మధ్య చేరుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను క్షేత్రంలోనికి ప్రత్యేకంగా అలంకరించిన పీఠం నందు భక్తులు చేర్చారు. కార్యక్రమాల అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పుష్ప పల్లకి సేవ యందు సేయనింపజేశారు. ఈ కార్యక్రమంలో కంటే ఉదయం అశ్వ వాహన సేవలో మాడవీధుల గుండా ఉత్సవమూర్తులను ఊరేగింపు చేశారు. రథోత్సవ కార్యక్రమంలో ఏ ఎస్ పి జావలి ఆధ్వర్యంలో బందోబస్తులో సిఐలు శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎస్సైలు రామ్మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ,దానమ్మ పలువురు ఏఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

తాసిల్దార్ కు అగౌరవమ..? సమన్వయ లోపమా..? మహానంది క్షేత్రంలో శుక్రవారం జరిగిన రథోత్సవంలో భాగంగా మహానంది మండల తాసిల్దార్ రమాదేవి కి జరిగింది. అగౌరవమ... లేక అధికారుల సమన్వయ లోపమా అనేది తెలియాల్సి ఉంది. ప్రోటోకాల్ ప్రకారం ఉత్సవాల ప్రారంభించక ముందు నుండి స్థానిక తాసిల్దార్ తో సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పూర్తి చేయాల్సి ఉంది. అందులో భాగంగానే నంద్యాల మరియు మహానంది లో జరిగిన రివ్యూ సమావేశాల్లో పలువురు అధికారులతో పాటు మహానంది తాసిల్దార్ కు ఆహ్వానం అందింది. మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. కానీ శుక్రవారం సాయంత్రం మండల తాసిల్దార్ రమాదేవి నీ ఆలయ అధికారులు రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించాలని ఆహ్వానించారు. కానీ ఆమె అక్కడికి చేరుకొని సమయానికి రథోత్సవం ప్రారంభం అయింది. దీంతో కంగు తిన్న తాసిల్దార్ రథోత్సవం అనంతరం ఆలయ ప్రోటోకాల్ అధికారులను వివరణ కోరగా పొరపాటు అయింది, భక్తులు తమకు తెలియకుండానే రథాన్ని ముందుకు లాగారని సమాధానం ఇచ్చి విన్న కున్నట్లు తెలుస్తుంది. ఇంతకు ఇది అగౌరవమ లేక.. అధికారుల మధ్య సమన్వయ లోపమా అనేది తేలాల్సి ఉంది. దీనిపై ఆలయ ఒక అధికారిని వివరణ కోరగా భక్తులు తాసిల్దార్ వచ్చేలోపే రథాన్ని ముందుకు లాగారని ఎక్కడో పొరపాటు జరిగిందని సెలవిచ్చారు. అనుమతులు లేకుండా రథాన్ని భక్తులు ముందుకు లాగే అవకాశం ఉందా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

## ఆత్మకూరులో త్రాగునీటి సరఫరాలో నీరు కలుషితం కాలేదు.!

**-ప్రజలు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు/నంద్యాల, ఫిబ్రవరి 28: ఆత్మకూరు పట్టణంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో కొళాయి త్రాగునీటి సరఫరాలో నీరు కలుషితం కాలేదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో కొళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా కలుషితంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆత్మకూరు పురపాలక సంఘంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో సరఫరా అయ్యే త్రాగునీటిలో నీరు కలుషితం కాలేదన్నారు. ఆత్మకూరు పురపాలక సంఘానికి వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరియు 35 బోర్ వెల్స్ ద్వారా నీరు సరఫరా అవుతోందన్నారు. ప్రజలకు ఎక్కడ నుంచి నీరు సరఫరా అవుతుందో ఆయా ప్రాంతాల్లోని ప్రతిచోట పైప్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే నీటి నమూనాలను ల్యాబ్ లకు పంపించి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ల్యాబ్ టెస్టుల్లో నీరు కలుషితమైనట్లు నిరూపణ కాలేదని కలెక్టర్ తెలిపారు. కలుషిత నీరు సరఫరా కావడం లేదని ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో వైద్య సిబ్బంది 24 గంటల పాటు వుండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో, డిసిహెచ్ఎస్ లను కలెక్టర్ ఆదేశించారు. 19 ఆర్ఓ ప్లాంట్ ల సరఫరా అయ్యే నీటి నమూనాలు కూడా పరీక్షల నిమిత్తం కర్నూలు రీజినల్ ల్యాబ్ కు పంపించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు పురపాలక సంఘంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేసి పరిశుభ్రత మెరుగు పరచాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబును కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, ఆర్డిఓ నాగజ్యోతి, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డీసీహెచ్ఎస్ డా. జఫరూళ్ళ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బైర్లూటి గిరిజనులు నన్నారి సాగును చేపట్టండి.

**-గిరిజన స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





ఆంధ్ర ప్రగతి బైర్లూటి/నంద్యాల, ఫిబ్రవరి 28: నల్లమల అటవీ ప్రాంతంలోని ప్రతి చెంచు కుటుంబం నన్నారి సాగును చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని బైర్లుటీ చెంచు గూడెంలో నన్నారి నర్సరీ ప్లాంట్ ను కలెక్టర్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వెంకట శివప్రసాద్, సర్పంచ్ గురువమ్మ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో అంతరించిపోతున్న నన్నారి సాగును ప్రతి చెంచు కుటుంబం చేపట్టాలన్నారు. ఈ మొక్కను తీసుకురావాలంటే గిరిజనులు అడవిలో చాలా దూరం వెళ్లాల్సి ఉంటుందన్నారు. సేకరించిన మొక్కలను దళారుల ఒక కేజీ 500 రూపాయలు చొప్పున కూడా అమ్మడం జరుగుతోందన్నారు. తాను నన్నారి నర్సరీ గురించి తెలుసుకొని రావడం జరిగిందని ప్రతి ఒక్క చెంచు గిరిజన కుటుంబం ఒక ఎకరంలోనైనా నన్నారి సాగును పెంచేలాగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గతంలో గిరిజన స్టోర్ ఉండేదని... అందులో అటవీ ఉత్పత్తులైన కుంకుడు, చింతపండు, ముష్టి గింజలు, ఉసిరి, కరక్కాయలు తదితరాలను అమ్ముకునే వారమని గిరిజన స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గిరిజనులు కలెక్టర్ కు నివేదించగా తక్షణమే గిరిజన స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నన్నారి నర్సరీలో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని సందర్శించి బాగా చేశారని ఇంకా బాగా చేయాలని కలెక్టర్ ప్రోత్సహించారు. పీఎం వి డి వి కె ద్వారా గ్రూపులు ఏర్పాటు చేసి వారిని చైతన్యవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రమణ్యం, ప్రాజెక్టు మేనేజర్ కేజీ నాయక్, హౌసింగ్ ఏఈ, ఉపాధి ఏపీఓ, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.








# గురురాజ స్కూల్లో వైభవంగా

# ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో - 2025








ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 28'
జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందు గల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో - 2025 ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణా రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, డైరెక్టర్ పి మౌలాలి రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ కార్యక్రమంలో పాల్గొని భారతరత్న సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.

ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో ఎగ్జిబిషన్ లో సైన్స్, సోషల్ విభాగంలో 450 పైగా ప్రాజెక్టులను విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిషన్ లో గ్రావిటీ బ్యాటరీ,చంద్రయాన్, డైజెస్టివ్ సిస్టమ్ , కిచెన్ వేస్టేజ్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్, విండ్ మిల్ ,వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రొడక్షన్ ఆఫ్ ఎలక్ట్రిక్ ఎనర్జీ ఫ్రమ్ నేచురల్ రిసోర్స్ ,సేవ్ లైఫ్ ఇన్ ఎమర్జెన్సీ,రోడ్ యాక్సిడెంట్ ప్రివెన్షన్, ఫ్లడ్స్ డిటెక్టర్, ఆటోమెటిక్ సెలైన్ లీవర్ ఇండికేటర్, ట్రైన్ క్రాసింగ్, వేస్ట్ ఎకో ఫ్రెండ్లీ న్యాచురల్ ప్రొడక్ట్స్, ట్రైన్ ప్లాట్ఫామ్ క్రాసింగ్ సిస్టం ,విమెన్ ప్రొటెక్షన్ యాక్ట్స్, యాంటి సూసైడ్ ఫ్యాన్, వాటర్ అలారమ్ ఎక్సటింగుషేర్ ఇలా వివిధ రకాల బాలమేధావులు తమ విజ్ఞాన ప్రతిభాపాటవాలతో తయారుచేసిన మోడల్స్ సమాజానికి ఎంతో దోహదపడతాయని న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన అనుభవజ్ఞులైన సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల సైన్స్ ప్రజ్ఞా పాటవాలు అద్భుతం అని ప్రశంసించారు. శ్రీ గురు రాజ ఇస్రో షాటిలైట్ ఎగ్జిబిట్ మోడల్ వీక్షకులందరినీ ఆకట్టుకోవడం జరిగింది ఈ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఈరోజు గురురాజ విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులలో ఉన్న ప్రతిభను బయటకి తీయడానికి ఇలాంటివి చాలా ఉపయోగపడతాయని కొత్త కొత్తవి సృష్టించాలన్న ప్రయోగం చేయాలన్న ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా చేయగలరని ఈరోజు ఇక్కడ 450 కి పైగా విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ప్రాజెక్టులను తిలకించడం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో వీరు ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు.

ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న విజ్ఞాన ప్రతిభా పాటవాలను వెలికి తీయాలనే సంకల్పంతో ఈ ఇంట్రా స్కూల్ సైన్స్ ఎక్స్పో ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ సైన్స్ ఆవశ్యకతను విద్యార్థులు తెలియజేస్తున్నామన్నారు. నేషనల్ సైన్స్ ఫెయిర్ లో మా విద్యార్థులు సాధించిన విజయాలే దీనికి తార్కానమని విద్యార్థుల విజయాలను, ఉపాధ్యాయులను ప్రశంసించారు. డాక్టర్ రామకృష్ణా రెడ్డి, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గురు రాజా విద్యార్థుల సైన్స్ ఎక్స్పో చాలా అద్భుతంగా నిర్వహించారన్నారు. విద్యార్థులు తయారుచేసిన ప్రతి ప్రదర్శనలు, సైంటిఫిక్ మెథడ్స్, ఎన్నో రకాలైన ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులు విజయాలను కొనియాడారు. భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని సమాజానికి ఉపయోగపడే కొత్త విషయాలను తయారు చేయాలని ఆకాంక్షిస్తూ విద్యార్థుల విజయాలను ప్రశంసించారు.ం

**-ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రాకెట్ ప్రదర్శన.**

గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎక్స్పో లో రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చంద్రయాన్ స్ఫూర్తితో నిర్వహించిన రాకెట్ ప్రదర్శన అతిధులను ఆకట్టుకుంది. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.

# డిగ్రీ కళాశాల కు తరగతి గదులను సర్దుబాటు చేయాలని డి ఈ ఓ కు వినతి పత్రం.





ఆంధ్ర ప్రగతి పాణ్యం ఫిబ్రవరి 28
మండలంలోప్రభుత్వడిగ్రీ కళాశాలకు తరగతి గదులు లేవని జిల్లా విద్యాశాఖ అధికారికి ఎన్ ఎస్ యు ఐ నంద్యాల జిల్లా కార్యదర్శి బత్తిని ప్రతాప్ ఆధ్వర్యంలో విద్యార్థి మరియు ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం మండలంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో సైన్స్ డే కార్యక్రమానికి విచ్చేసిన డీఈవో జనార్ధన్ రెడ్డి కి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సరైన తరగతులు లేవని ప్రజా సంఘాల నాయకులు డిఈఓ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఇంటర్మీడియట్ ఇన్చార్జి సయ్యద్ భాష తో మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు తరగతి గదులు ఖాళీగా ఉంటే డిగ్రీ విద్యార్థులకు కేటాయించమని తెలిపారు . అదేవిధంగా హైస్కూల్ ఇంటర్మీడియట్ పాఠశాల మరియు కళాశాల స్థలం రిజిస్ట్రేషన్లు మార్పిడి పెండింగ్ లో ఉన్న హెడ్ మాస్టర్ , ప్రిన్సిపల్స్ పట్టించుకోవడంలేదని తెలిపారు పది సంవత్సరాల నుంచి విద్య అధికారులు ట్రాన్స్ఫర్లు లేక మండల పాఠశాలలను ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు పనులను అసంపూర్తిగా పూర్తిచేసి ఆగతవకాలకు పాల్గొన్నారు.అని జిల్లా కలెక్టర్ కి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేదన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బత్తిని ప్రతాప్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ వెంకటాద్రి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శివారెడ్డి, మండల ఎంఈఓ లు కోటయ్య, సుబ్రహ్మణ్యం, హై స్కూల్ ప్రిన్సిపల్ సునీత, సిబ్బంది, విద్యార్థులు మండలం లీడర్ లు రాజు, శ్రీరాము, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ అయిపోయింది ఇంటి నుండి క్యారియర్ తెచ్చుకోండి.

**-భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ**

**.జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 28:
రాష్ట్ర వ్యాప్తంగా చిన్న పిల్లలను స్కూల్ కు అలవాటు చేయడం కోసం అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది వారికోసం సొంత భవనాలు వేతనాలు ఏర్పాటు చేశారు కానీ జిల్లాలో మండలాలలో గ్రామాల్లో పట్టణంలోని కొన్ని వార్డుల్లో కొందరు నిర్వాహకులు గ్యాస్ రాలేదు బియ్యం లేవు అని కొంటె సాకులు చెబుతు వున్నారు అలాంటి సంఘటన బండి ఆత్మకూరు మండలం కుమ్మరి కుంట లో 6వ అంగన్వాడీ సెంటర్ లో చిన్న పిల్లలను పంపిస్తే క్యారియర్ ఇచ్చి పంపాలని తల్లులకు చెప్పడం చాలా విడ్డురంగా ఉందని ఆర్ సి పి ఐ నాయకులకు మోరపెట్టుకున్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ సెంటర్ లలో తనిఖీలు నిర్వహించడం లేకపోవడం తో ఇలాంటి సంఘటన లు జిల్లా వ్యాప్తంగా కోకొలలుగా వున్నాయి. ఈ మధ్య కాలంలో సిరివెళ్లా గ్రామం లో ఇలాగే జరిగితే పై అధికారులే అంగన్వాడీ సెంటర్ నిర్వాహకురాలు విలేకరులపై మాపై కేసు నమోదు కోసం పోలీస్ స్టేషన్ ఆశ్రయించారుని ఈ సందర్భంగా తెలియజేశారు ఇకానైనా జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహిస్తారా లేకపోతే కలెక్టర్ కి మాదగ్గర వున్నా ఆదారాలను రోజుకు ఐదు సెంటర్లు అక్రమాలను బయటపెట్టమనీ వారు హెచ్చరించారు.

# ఏపీలో పింఛను పంపిణీలో కీలక మార్పులు

**%ఉదయం 4, 5 గంటల నుంచి కాకుండా 7 గంటల నుంచి పింఛన్ల పంపిణీ**

**ఉదయం 7 గంటల నుంచి మాత్రమే యాప్ పనిచేసేలా మార్పులు**

**ప్రభుత్వ సందేశాన్ని లబ్ధిదారులకు తెలిపేందుకు యాప్‌లో 20 సెకన్ల ఆడియో**

ఏపీలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇకపై ఉదయం 4, 5 గంటల నుంచి కాకుండా 7 గంటల నుంచి పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని నిర్ణయించింది. దీనివల్ల గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులతో పాటు లబ్ధిదారులకు కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఉదయం 7 గంటల నుంచి మాత్రమే యాప్ పనిచేసేలా మార్పులు చేసింది.అంతేగాక లబ్ధిదారుల ఇళ్ల నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పంపిణీ చేస్తుంటే ఏ కారణంతో అలా చేయాల్సి వచ్చిందో వెంటనే నమోదు చేసేలా మార్పులు చేయడం జరిగింది. అలాగే ప్రభుత్వ సందేశాన్ని లబ్ధిదారులకు తెలిపేందుకు 20 సెకన్ల ఆడియోను యాప్‌లో ప్లే చేయనున్నారు. లబ్ధిదారుల వివరాలు నమోదు చేసిన వెంటనే అది ప్లే అవుతుంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో దీనిని మొదట మార్చి 1న కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో పైలెట్‌గా ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారు.

# సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు

**ఇతర హామీలకు ఎగనామం -బ్జడెట్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల**

**అమరావతి,:** కూటమి ప్రభుత్వం తొలి బ్జడెట్ సంఖ్య ఘనం - కేటాయింపులు శూన్యమంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు గుప్పించారు. అంతా అంకెల గారడి అని - అభూత కల్పనగా చెప్పుకొచ్చారు. దశ - దిశ లేని.. పస లేని బడ్జెట్ ఇది అంటూ వ్యాక్యలు చేశారు. రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల అని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారంటూ మండిపడ్డారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారని అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కాదని.. ముంచే ప్రభుత్వం అని తొలి బ్జడెట్‌తనే నిరూపితం అయ్యిందని తెలిపారు. సూపర్ సిక్స్ - సూపర్ ఎ÷-లాప్ అంటూ దుయ్యబట్టారు. అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనే అని అన్నారు. రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురుచూస్తుంటే రూ.11 వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటే.. కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయమన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే ..ము ష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే అని అన్నారు. తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారని. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లు అయితే.. రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. అంటే దాదాపు రూ.3 వేల కోట్ల మేర విద్యార్థుల సంఖ్య తగ్గించదలుచుకున్నారా అని ప్రశ్నించారు. దీపం 2 పథకానికి ఏడాదికి అవసరం అయిన నిధులు సంఖ్య రూ.4500 కోట్లుఅని తెలిపారు. బ్జడెట్‌లో ఉచిత సిలిండర్ల పథకానికి కేటాయింపులు రూ.2601 కోట్లు అని.. అంటే కోటిన్నర లబ్దిదారులు ఉండగా సగం మేర కోత పెట్టదలుచుకున్నారా అని నిలదీవారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. రూ.3 లక్షల కోట్ల బ్జడెట్‌లో నెలకు రూ.350 కోట్లు కేటాయించే పథకానికి నిధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రాలేదన్నారు. నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారన్నారు. కోటిన్నర మంది మహిళలను అన్యాయం చేశారని కామెంట్స్ చేశారు.

# మామునూరు ఎయిర్ పోర్టు అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు కేంద్రం అనుమతి లేఖ ఇచ్చింది. మామునూరు ఎయిర్ పోర్టు... హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు 150 కిలోమీటర్ల పరిధిలోనే ఉంది. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ ఎయిర్ పోర్టు ఇచ్చిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్వోసీ)కి కూడా కేంద్రం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తాజా అనుమతులు మంజూరు చేశారు. కాగా, శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం ఉండరాదని గతంలో జీఎంఆర్ గ్రూప్ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంపై జీఎంఆర్ గ్రూప్ ప్రతినిధులతో తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి, రామ్ మోహన్ నాయుడు చొరవతో జీఎంఆర్ గ్రూప్ మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అంగీకరించింది.

ఈ క్రమంలో, మామునూరు ఎయిర్ పోర్టు పనులకు అనుమతి ఇచ్చింది. విమానశ్రయ పనులు త్వరగా చేపట్టాలని ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆదేశించారు.

# 6న తెలంగాణ కేబినేట్ భేటీ

## పలు కీలక అంశాలపై చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 28 ఆంధ్ర ప్రగతి : రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మార్చి 6వ తేదీన నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహించిన నేపథ్యంలో వాటికి సంబంధించిన గణాంకాలపై కేబినెట్ చర్చించనుంది. అలాగే బిసిలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు మార్చిలో ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ అంశాలపై కూడా మంత్రి మండలి చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అలాగే రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ కారణంగా పలు జిల్లాల్లో ఈ విషయంలో తర్జనభర్జన జరుగుతోంది. మార్చి 3వ తేదీతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియనుంది. దీంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉందని సమాచారం. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లుగా తెలిసింది.

# బాబూ రాజేంద్రప్రసాద్‌కు సిఎం రేవంత్ నివాళి



హైదరాబాద్, ఫిబ్రవరి 28 ఆంధ్ర ప్రగతి : ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు, భారత దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ వర్ధంతి సందర్భంగా జాతి ఆయనకు నివాళి అర్పించింది. రాజ్యాంగపరిషత్ ఛైర్మన్‌గా, స్వతంత్ర భారత తొలి రాష్ట్రపతిగా ఆయన జాతికి సేవ చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఆబూ సేవలను స్మరించుకున్నారు.

------

# 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

## భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష



హైదరాబాద్, ఫిబ్రవరి 28 ఆంధ్ర ప్రగతి : మార్చి 2వ తేదీన రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ పర్యటిచనున్నారు. ఈ సందర్భంగా తగిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో శుక్రవారం సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆమె సూచించారు. కాగా ఉపరాష్ట్రపతి హైదరాబాద్ లోని ఐఐటిని సందర్శించి అక్కడి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటిస్తారని సిఎస్ తెలియజేశారు. అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కూడా పాల్గొని అదే రోజు తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సి.ఎస్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వైద్యారోగ్య శాఖకు అర్హులైన వైద్యులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు. ఈ సమావేశంలో హోం స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎస్ హరీష్, హైదరాబాద్, సంగారెడ్డి కలెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.

# ఐఎఎస్ శివశంకర్‌కు ఎపిలోనే పోస్టింగ్

## ఆదేవాలు జారీ చేసిన క్యాట్



హైదరాబాద్, ఫిబ్రవరి 28 ఆంధ్ర ప్రగతి : ఐఏఎస్ అధికారి ఎల్.శివశంకర్ భారీ ఊరట కలిగింది. ఆయన్ను ఏపీకి కేటాయించాలంటూ తాజాగా క్యాట్ ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు, శివశంకర్ ను నాలుగు వారాల్లోగా ఏపీ క్యాడర్‌కు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలంటూ డీవోపీటీని ఆదేశించింది. విభజన సమయంలో తనను తెలంగాణకు కేటాయించడం పట్ల ఐఏఎస్ అధికారి ఎల్.శివశంకర్ న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్నాళ్ల కిందట ఐఏఎస్ అధికారి శివశంకర్ సీఎం చంద్రబాబును కలిశారు. తన సొంత రాష్ట్రం ఏపీ అని, కానీ పోస్టింగ్ సమయంలో తాత్కాలిక చిరునామా కింద హైదరాబాద్ అని పేర్కొన్నానని చంద్రబాబుకు వివరించారు. స్థానికతను పరిగణనలోకి తీసుకుని తనను ఏపీలో కొనసాగేలా చూడాలని కోరారు. శివశంకర్ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన చంద్రబాబు కేంద్రంతో మాట్లాడారు. ఈ క్రమంలోనే, శివశంకర్ ను ఏపీకి కేటాయించేలా చర్యలు తీసుకోవాలంటూ క్యాట్ తాజాగా డీవోపీటీకి ఆదేశాలు జారీ చేసింది.

# దేశరక్షణలో హైదరాబాద్ కీలకం

**దేశ ప్రగతి, రక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం**

**గచ్చిబౌలిలో నేషనల్ సైన్స్‌డే ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, ఫిబ్రవరి 28 ఆంధ్ర ప్రగతి : దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. డీఆర్‌డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన 200 స్టాల్స్ ప్రదర్శించారు. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో భారత సామర్థ్యాలను ప్రదర్శించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ జరగనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందని చెప్పారు. బీడీఎల్, డీఆర్డీఓ, మిదానీ, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతి ఏటా లక్షకుపైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళ్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత కూడా హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్ఎచ్ఎల్, మిదాని, డీఆర్‌డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గతంలో మీతో చర్చించినట్లుగా హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించాలని.. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయని అన్నారు. రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయని.. అందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారం, మద్దతు అవసరమని తెలిపారు. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తాము ప్రయత్నిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన : కేటీఆర్



హైదరాబాద్, ఫిబ్రవరి 28 ఆంధ్ర ప్రగతి :రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని, ఏరంగం సంతోషంగా లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్టకు చేరిందని అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదం పొందుతున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. హెలికాప్టర్ యాత్రలు చేస్తూ.. చేపకూర విందులతో ఎంజాయ్ చేస్తున్నారంటూ కాంగ్రెస్ మంత్రులపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. "అన్నం వండలేదు గుడిలో తినండి" అని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. కొండనాగులలోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో శివరాత్రి పండుగ రోజు 380 మందికి గాను 200 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే మధ్యాహ్న భోజనం గుదిబండ శివాలయంలో చేసే అన్నదానానికి వెళ్ళి తినాలని, రాత్రి భోజనం కోసం వీరం రామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని విద్యార్థులకు చెప్పి హాస్టల్ సిబ్బంది వంట చేయడం మానేశారని కేటీఆర్ తెలిపారు. భోజనం కోసం అంత దూరం నడిచి వెళ్ళే ఓపిక లేక విద్యార్థులు పస్తులు ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. పండగ పూట విద్యార్థులకు కనీసం భోజనం పెట్టకుండా, అన్ని కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి తినమని చెప్పడం ఏంటి అని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పండగపూట విద్యార్థులను పస్తులుంచడమే ప్రజాపాలనా అని కేటీఆర్ ప్రశ్నించారు.


# తెలంగాణకు ఏం చేశారో చెప్పాలి

ఫిబ్రవరి 28 ఆంధ్ర ప్రగతి :

మెట్రో ఫేజ్ -1 69 కి.మీ. నిర్మాణాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మెట్రో రాకతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని, గత పదేళ్లలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సీఎంగా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్ మెట్రో ఫేజ్-11 ప్రాజెక్టుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించామని తెలిపారు. మెట్రో సేవలను విస్తరించడమే లక్ష్యంగా అయిదు కారిడార్లను ప్రతిపాదించామన్నారు. నాగోల్-రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 3.2.), ఎంజీబీఎస్- చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్ చెరు (13.4 కి.మీ.), ఎల్బీనగర్- హయత్ నగర్ (7.1 కి.మీ.). ఈ ఐదు కారిడార్ల నిర్మాణానికి రూ. 24,269 కోట్లతో ప్రతిపాదనలు ఆమోదించాలని నాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీకి (2024, జనవరి 4వ తేదీ) వినతిపత్రం అందజేశామని చెప్పారు. 2024, అక్టోబరు ఏడో తేదీన ప్రస్తుత కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్కు ప్రతిపాదనలు అందజేశామని తెలిపారు. 2024, నవంబరు నాలుగో తేదీన రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖకు మెట్రో ఫేజ్- 11 డిటైయిల్డ్ రిపోర్ట్ సమర్పించామని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 2024, డిసెంబరు 12వ తేదీన ఢిల్లీలో తాను మీతో (కిషన్ రెడ్డి) సమావేశమై హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాల లేఖను అందజేశానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు 2025, ఫిబ్రవరి 26వ తేదీన ఇదే అంశంపై లేఖ అందజేశానన్నారు. మెట్రో ఫేజ్-కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టాలని అన్ని లేఖల్లో స్పష్టంగా వివరించినట్లు ఆయన తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు సహకరించాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను 2024, జులై 22న కలిసి వివరాలతో కూడిన లేఖను అందజేశామన్నారు. మీతో (కిషన్ రెడ్డి) సమావేశమైన రోజు మూసీ పునరుజ్జీవన ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు సమగ్ర వివరాలతో లేఖను అందజేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ అధికారుల బృందం మిమ్మల్ని కలిసి మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారన్నారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మూసీ పునరుజ్జీవంపై లేఖను అందజేశానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఎస్ఎల్‌బిసి ఘటన విషాదాంతం..

## మృతదేహాల గుర్తింపు!



నాగర్‌కర్నూల్: శ్రీశైలం లిఫ్ట్ బకింగ్ కెనాల్ (ఎస్ఎల్‌బిసి) ప్రమాదంలో చిక్కుకుపోయిన వారి కథ విషాదాంతం అయింది. ఏడో రోజు చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతదేహాలను అధికారులు గుర్తించారు. మృతుల్లో ఆరుగురు కార్మికులు ఉండగా.. ఇద్దరు ఇంజినీర్లు ఉన్నారు. గత శనివారం ఎస్ఎస్‌బిసిలో ప్రమాదం జరిగి ఎనిమిది మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. అప్పటి నుంచి అధికారులు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ధ్వంసమైన టిబిఎం మిషిన్‌ను దక్షిణ మధ్య రైల్వే నిపుణులు గ్యాస్ కట్టర్ సహాయంతో తొలగించారు.

ఇక కార్మికుల జాడ కనిపెట్టేందుకు 'గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్(జిపిఆర్)'ను అధికారులు సొరంగంలోకి ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో మూడు మీటర్ల లోతులో మృతదేహాలను గుర్తించారు. ఇప్పటివరకూ ఐదుగురి మృతదేహాలను గుర్తించిన అధికారులు మరో ముగ్గురి కోసం గాలిస్తున్నారు. ఈ మృతదేహాలను వెలికి తీసేందుకు సమయం పడుతుందని సమాచారం.

# భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ప్రపంచ బ్యాంకు కీలక సూచనలు

**అధిక ఆదాయ దేశంగా మారాలంటే వృద్ధి రేటు 7.8 శాతంగా ఉండాలన్న ప్రపంచ బ్యాంకు**

**ఆర్థిక రంగంతో పాటు భూ, కార్మిక రంగంలో సంస్కరణలు అవసరమన్న ప్రపంచ బ్యాంకు**

**ప్రస్తుత కార్యక్రమాలు కొనసాగించడంతో పాటు నూతన సంస్కరణలను విస్తరించాలన్న ప్రపంచ బ్యాంకు**




హైదరాబాద్, ఫిబ్రవరి 28 ఆంధ్ర ప్రగతి : 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. భారత్ అధిక ఆదాయ దేశంగా మారాలంటే 7.8 శాతం వృద్ధి రేటు సాధించాలని ప్రపంచ బ్యాంకు తాజాగా విడుదల చేసిన 'ఇండియా కంట్రీ మెమోరాండం' నివేదికలో పేర్కొంది. భారత్ వృద్ధి రేటు 7.8 శాతం చేరుకోవాలంటే దేశీయ స్థూల జాతీయ ఆదాయం ప్రస్తుతం ఉన్న దాంతో పోలిస్తే సుమారు ఎనిమిది రెట్లు పెరగాలని తెలిపింది. ఆర్థిక రంగంతో పాటు భూ, కార్మిక రంగంలో సంస్కరణలు అవసరమని అభిప్రాయపడింది. ఇందుకోసం ప్రస్తుత కార్యక్రమాలు కొనసాగించడంతో పాటు నూతన సంస్కరణలను విస్తరించాలని పేర్కొంది. భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే సగటు వృద్ధి రేటు 7.8 శాతంగా ఉండాలని పేర్కొంది. వేగవంతమైన సంస్కరణల ద్వారానే ఇది సాధ్యమవుతుందని తెలిపింది. 2000-2024 మధ్య కాలంలో భారత్ వృద్ధి రేటు సగటున 6.3 శాతంగా ఉందని వెల్లడించింది. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారడానికి ఇటీవలి కాలంలో భారత్ అనేక నిర్మాణాత్మక సంస్కరణలను చేపట్టిందని తెలిపింది. వీటిలో భాగంగానే మౌలిక సదుపాయాల కల్పన, మానవ మూలధనాన్ని మెరుగుపరచడం, స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం వంటి సంస్కరణలు చేపట్టిందని వెల్లడించింది.

# వాణిజ్య ప్రకటనలను తెచ్చిన కష్టాలు

## కాజల్, తమన్నాలను విచారించనున్న పోలీసులు



కాసులకు ఆశపడి స్టార్స్ చేసే కొన్ని ప్రకటనలు వారికి ఊహించని కష్టాలను కొని తెచ్చిపెడతాయి. ఇప్పటికే పలువురు హీరోలు, హీరోయిన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులు కూడా ఇలాంటి సమస్యలలో చిక్కుకున్నారు. తాము ప్రచారం చేసే ప్రొడక్ట్‌తో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో ముందు ఊహించుకోకుండా వీరు ఆయా ప్రకటనల్లో పాల్గొనడమే ఇందుకు కారణం. నిజానికి బ్రాండ్ అంబాసిడర్ గా అంగీకార పత్రాన్ని సమర్పించేప్పుడే ఆ ప్రొడక్ట్ లేదా ప్రాజెక్ట్ వల్ల వినియోగదారులు నష్టపోతే తమకు సంబంధం లేదనే క్లాజ్ ను చేర్చికానీ కొందరు సైన్ చేయడం లేదు. కానీ అంతలోతుగా వివరాలను అధ్యయనం చేయకుండా చాలామంది హీరోయిన్లు రెమ్యూనరేషన్ కు ప్రాధాన్యం ఇచ్చి... వాణిజ్య ప్రకటనలు చేసేసి ఆపైన ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా ఆ జాబితాలోకి కాజల్ అగర్వాల్, తమన్నా భాటియా పేర్లు కూడా చేరాయి. పుదుచ్చేరికి చెందిన ఓ సంస్థ క్రిప్టో కరెన్సీ లో పెట్టుబడులు పెడితే అధిక లాభం పొందవచ్చంటూ కొందరిని తన బుట్టలో వేసుకుంది. దాదాపు పదిమంది ఈ సంస్థలో 2.40 కోట్లను మదుపు చేశారు. అయితే ఆ తర్వాత తాము మోసపోయామంటూ ఘొల్లుమంటున్నారు. ఈ విషయమై లాస్ పేట్టైకు చెందిన అశోకన్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో సంబంధిత వ్యక్తులను పోలీసులు విచారించడం మొదలు పెట్టారు. ఈ సంస్థ 2022లో కోయంబత్తూరులో కార్యాలయం ప్రారంభించినప్పుడు అతిథిగా తమన్నా హాజరైంది. అలానే ఆ తర్వాత మహాబలిపురంలోని ఓ స్టార్ హొటల్ లో జరిగిన ప్రోగ్రామ్ కు కాజల్ వెళ్ళింది. ఇంతేకాకుండా ముంబైలోని ఒక ఓడలో భారీ పార్టీని సదరు సంస్థ నిర్వహించి, అక్కడ కూడా వేలాది మంది నుండి బోలెడంత డబ్బును సేకరించింది. ఇప్పటికే ఈ సంస్థకు చెందిన నితీశ్ జెయిన్, అరవింద్ కుమార్ అనే వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థ కార్యక్రమాలలో పాల్గొన్న కాజల్, తమన్నాలనూ కూడా విచారించాలని పోలీసులు భావిస్తున్నారట. తమ సమయాన్ని లక్షల రూపాయల్లోకి మార్చేసుకుని, సొమ్ము చేసుకుంటున్న కథానాయికులు... ఇప్పుడు పోలీసుల విచారణ కోసం సమయం కేటాయించాల్సిన రావడం చిత్రమే.

# ఎస్ఎస్ఎంబీ-29లో మహేష్ న్యూలుక్ సోషల్‌మీడియాలో వైరల్



టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ29 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇక ఈ సినిమా అప్‌డేట్‌ల కోసం అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మహేశ్ కొత్త లుక్‌కి సంబంధించి ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాజమౌళితో పాటు ఈ సినిమా కోసం మహేశ్ కూడా బాగా కష్టపడుతున్నారు. ఇప్పటికే జట్టు గడ్డం పెంచేసి లుక్స్ మొత్తం మార్చేసిన మహేశ్ తాజాగా జిమ్‌లో వర్కౌట్స్ చేస్తున్నాడు. అయితే మహేశ్ జిమ్‌లో ఎక్సర్‌సైజ్ అనంతరం అద్దం ముందుకు వెళ్లి తన లుక్‌ని చూసుకుని బయటకు వెళ్లే వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో జుట్టు మొత్తం వదిలేసి రగ్గడ్ లుక్‌లో కనిపిస్తున్నాడు. దీంతో ఈ వీడియో ఒక్కసారిగా సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి దూసుకెళ్లింది. ఇక వీడియో చూసిన అభిమానులు బాబు కొత్త లుక్ అదుర్స్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథతో వస్తుండగా.. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుంది.

# తల్లికాబోతున్న కియారా అడ్వాణీ



హీరోయిన్ కియారా అడ్వాణీ, నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర దంపతులు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు పరోక్షంగా వెల్లడించారు. బేబీ సాక్స్‌ను చేతుల్లో పట్టుకున్న ఫొటోను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. "మా జీవితానికి సంబంధించిన అద్భుతమైన బహుమతి త్వరలో రానుంది" అని ఇంస్టాగ్రామ్ వేదిక పోస్ట్ చేశారు. దీనికి బేబీ ఎమోజీని జత చేశారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ స్టార్ కపుల్‌కు అభినందనలు తెలుపుతున్నారు. రకుల్, కరీనా కపూర్, నేహా ధూపియా, ఏక్తా కపూర్ కియారా దంపతులకి శుభాకాంక్షలు తెలిపారు. 'షేర్షా' సినిమా కోసం తొలిసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఆ సినిమా చిత్రీకరణ సమయంలోనే స్నేహం ఏర్పడింది. కొంతకాలానికే అది ప్రేమగా మారడంతో కుటుంబ సభ్యుల సమక్షంలో 2023 ఫిబ్రవరి 7న పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత కూడా వీరిద్దరూ సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. కియారా అడ్వాణీ నటించిన 'గేమ్ ఛేంజర్' సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చింది.



# శ్రీ విష్ణు 'మృత్యుంజయ్' టైటిల్ టీజర్ వచ్చేసింది!

వరుస సినిమాలతో దూసుకుపోతున్న కథానాయకుడు శ్రీ విష్ణు. నేటి తరం యువ హీరోలలో ఆయనది ప్రత్యేక శైలి. సినిమా సినిమాకు జానర్‌ను మారుస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రస్తుతం శ్రీ విష్ణు చేతిలో అరడజనుకు పైగా సినిమాలు ఉన్నాయి. అందులో ఒకటి 'మృత్యుంజయ్'. షా కిరణ్ దర్శకుడు. రమ్య గుణ్ణం సమర్పణలో లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్ఫెక్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రెబా జాన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ టీజర్‌ను శుక్రవారం శ్రీ విష్ణు పుట్టినరోజు సందర్భంగా విడుదల చేశారు. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం విడుదల తేదీని కూడా త్వరలో ప్రకటిస్తారు. టైటిల్ టీజర్‌ను గమనిస్తే వాయిస్ ఓవర్‌లో 'గేమ్ ఓవర్ జయ్' అనే డైలాగ్ వినిపిస్తోంది. శ్రీవిష్ణు ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించిన సన్నివేశాలు టీజర్‌లో ఉన్నాయి. ఇందులో హీరోని ఇన్వెస్టిగేటర్‌గా, ఖైదీగా చూడవచ్చు. ఇక చివర్లో 'నేను చెప్పే వరకు గేమ్ ఫినిష్ కాదు' అనే డైలాగ్‌తో ఆయన పాత్ర ఔచిత్యం తెలుస్తుంది.

చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. విద్యాసాగర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి కాలభైరవ సంగీతం సమకూరుస్తుండగా, శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. మనీషా.ఎ.దత్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు.


# బన్నీతో దిల్‌రాజ్ సినిమా





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు ప్రముఖ నిర్మాత దిల్ రాజుతో విడదీయరాని బంధం ఉంది. తొలి చిత్రం 'గంగోత్రి' తర్వాత అల్లు అర్జున్ తో 'ఆర్య' మూవీని నిర్మించి మంచి విజయాన్ని కట్టబెట్టాడు దిల్ రాజు. ఆ తర్వాత దిల్ రాజు బ్యానర్ లో 'పరుగు, ఎవడు, డి.జె. దువ్వాడ జగన్నాథమ్' చిత్రాలను బన్నీ చేశాడు. అప్పట్లోనే అల్లు అర్జున్ హీరోగా 'ఐకాన్ : కనబడుట లేదు' అనే సినిమా నిర్మించబోతున్నట్టు దిల్ రాజు ప్రకటించాడు. దానిని శ్రీరామ్ వేణు డైరెక్ట్ చేస్తారనీ అన్నారు. కానీ ఎందుకో అది మాత్రం పట్టాలెక్కలేదు. ఇటీవల విడుదలైన 'పుష్ప-2'తో బన్నీ ఇమేజ్ అమాంతంగా పెరిగిపోయింది. ఈ సినిమా వరల్డ్ వైడ్ రూ. 1871 కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. అల్లు అర్జున్ తదుపరి చిత్రాలపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే... తాజాగా అల్లు అర్జున్... దిల్ రాజు బ్యానర్ లో సినిమా చేయడానికి పచ్చజెండా ఊపాడని తెలుస్తోంది. ఇది 'ఐకాన్' మూవీనేనా... లేక పోతే వేరే కథను తీసుకుంటారా అనేది తెలియాల్సి ఉంది. అసలు ఇప్పుడున్న కమిట్ మెంట్స్ మధ్యలో దిల్ రాజుకు బన్నీ డేట్స్ ఇవ్వడమే పెద్ద విషయం అనీ అంటున్నారు. ఈ యేడాది దిల్ రాజు నిర్మించిన రెండు సినిమాలు 'గేమ్ ఛేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం' విడుదల కాగా, మొదటి సినిమా నిర్మాతగా దిల్ రాజుకు చుక్కలు చూపించింది. రెండో సినిమా ఘన విజయం సా ధించి, దిల్ రాజు ప్రొడక్షన్ హౌస్ కు కొత్త ఊపిరిలూదింది. ఇలాంటి పరిస్థితుల్లో అల్లు అర్జున్... దిల్ రాజుకు డేట్స్ ఇవ్వడమంటే గ్రేట్ అని సినిమా వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఇదిలా ఉంటే... 'పుష్ప-2' రేంజ్ మామూలుగా లేదనే విషయం మరోసారి ప్రూవ్ అయ్యింది. అమెరికన్ పాపులర్ షో 'ఎన్.బి.ఎ.' గేమ్ లో ఛీర్ లీడర్స్ ఏకంగా 'పుష్ప -2'లోని వస్తున్నాయ్ పీలింగ్స్ పాటకు స్టెప్పులేసి అలరించారు. దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిపోయింది. ఇండియన్ సినిమా ఒకటి గ్లోబల్ స్టేజ్ లో ఏ పొజిషన్ కు చేరుకుందో చెప్పడనికి ఇదో గొప్ప ఉదాహరణ. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ ఎవరితో సినిమా చేసినా... అది సంచలనం అవుతుందనడంలో సందేహం లేదు.

# 'మ్యాడ్ స్క్వేర్' నచ్చకపోతే టికెట్ డబ్బులకి డబుల్ ఇస్తాం: హీరో సంగీత్ శోభన్



విజయం సాధించిన వినోదాత్మక చిత్రం 'మ్యాడ్'కు సీక్వెల్‌గా రూపొందుతోన్న చిత్రం 'మ్యాడ్ స్క్వేర్'. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ఓఐ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పణలో రానున్న ఈ చిత్రం మార్చి 29న విడుదల కాబోతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లో చిత్ర బృందం ప్రెస్ మీట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో చిత్ర బృందం పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. నార్నే నితిన్ మాట్లాడుతూ "మ్యాడ్ చిత్రానికి మించిన వినోదాన్ని 'మ్యాడ్ స్క్వేర్' అందించబోతుంది. థియేటర్లలో ఎవరూ కూడా సీట్లలో కూర్చొని ఉండరు. అంతలా కడుపుబ్బా నవ్వుతారు. తప్పకుండా ఈ చిత్రం అందరికీ మంచి కిక్ ఇస్తుంది" అన్నారు. సంగీత్ శోభన్ మాట్లాడుతూ "ఇటీవల విడుదలైన టీజర్‌లో ఉన్న ఫన్ అందరికీ నచ్చింది. అయితే అది జస్ట్ శాంపిల్ మాత్రమే. సినిమాలో దానికి మించిన వినోదం ఉంటుంది. మ్యాడ్ పార్ట్-1 విడుదల సమయంలో నిర్మాత వంశీ సినిమా నచ్చకపోతే టికెట్ డబ్బులు వెనక్కి ఇస్తానని కామెంట్ చేశారు. ఇప్పుడు ఆయన మాటగా నేను చెబుతున్నా... ఎవరికీ సినిమా నచ్చకపోయినా టికెట్ డబ్బులకి రెండింతలు ఇస్తాం" అన్నారు. మ్యాడ్ సమయంలో ప్రేక్షకుల ఆదరణ చూసి తనకు సంతోషం కలిగిందని, తప్పకుండా ఈ చిత్రం కూడా అందరినీ ఎంటర్‌టైన్ చేస్తుందని కథానాయకుడు రామ్ నితిన్ తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ "సినిమాలోని ప్రతి సన్నివేశం ఆడియన్స్‌ను నవ్విస్తుంది. మ్యాడ్ సినిమాకు పది రెట్లు వినోదాన్ని ఈ సినిమా అందిస్తుంది. సినిమా కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుంది" అని తెలిపారు. ఈ సమావేశంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ, హారిక సూర్యదేవర తదితరులు పాల్గొన్నారు.